స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక 172 *** హైదరాబాద్ సోమవారం 2-7-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

చెట్లను కొట్టివేయడం నేరమే

న్యూఢిల్లీ, జూలై 1

అగిన కారణాలు లేకుండా నుంచిగాఉన్న చెట్లను కొట్టివేయడము నేరమని ఈ విధంగా చెట్లను నరికే వారిని శిక్షించాలని ప్రధాని నెహ్రూ నేడు అభిప్రాయ పడినారు.

ఇక్కడ వదమూడవ వనమహోత్సవానికి ప్రారంభోత్సవముచేస్తూ ప్రధాని నెహ్రూ మంచిగాఉన్న చెట్లను కొట్టివేస్తే తమకు బాధకలగుతుందని అన్నారు- "మనిషితల నరికివేస్తే ఏవిధంగా ఉంటుందో చెట్టును నరికితే ఆ విధంగానే అనిపిస్తుంది నాకు. అందువల్ల ఇట్టి చర్యలు ఆరికట్టబడాలి" అని సూచించారు వీరు.

మీకు కావలసిన వస్త్రములు మావద్ద దొరుకును

చీరెలు

ఉలెన్, టెరిలైన్, రేయాన్ సూటింగులు

మరియు

అనేకరకముల షర్టింగులు గలవు.

అగ్గర్ బ్రదర్స్

అబిడ్ రోడ్, హైదరాబాద్. ఫోన్: 95418

డాక్టర్ బి. సి. రాయ్, బాబు పురుషోత్తమదాస్ టాండన్ మృతి

ఇద్దరు నాయకుల అస్తమయంతో దేశవ్యాప్తంగా అలముకున్న విషాదం

దేశం నలుచెరగులనుండి ప్రగాఢ సంతాప ప్రకటనలు

అలహాబాద్, జూలై 1

మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం దాస్ టాండన్ దీర్ఘఅస్వస్థత అనంతరం నేడు ఉదయం 9-55 గంటలకు స్వర్గస్తులయ్యారు.

టాండన్ వయస్సు 80 సంవత్సరాలు. భార్య, 7 గురు పుత్రులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

పురుషోత్తందాస్ టాండన్ అంత్యక్రియలు నేడు పవిత్రగంగా యమునా సరస్వతీ నదుల సంగమస్థలంలో జరిగిన వి- టాండన్ కుమారుడు స్వామి ప్రసాద్ టాండన్ వేదమంత్రాలు పఠిస్తుండగా ఈ అంత్యక్రియలు జరిపాడు-

గత మూడేండ్ల నుండి శ్రీ టాండన్ వ్యాధిగ్రస్తులై మంచమెక్కారు. మొదట ఢిల్లీలో తయస్వాధికి వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆ తర్వాత 1959 లో అలహాబాదుకు మకాంమార్చి కుమారుడైన డా॥ఎ.కె. టాండన్ తోనుంటూవచ్చాడు, రాజ్యసభ సభ్యత్వానికి గూడ రాజీనామా యిచ్చాడు.

ఈ రోజు ఉదయం 8-30 గంటలకు టాండన్ హార్లిక్స్‌ను సేవించగానే దగ్గువచ్చి చాలా ప్రయాసకలిగించింది వెంటనే డాక్టర్‌ను పిలిపించగా వచ్చి ఇంజెక్షన్ యిచ్చాడట- అయి నా లాభం లేకపోయింది.

టాండన్ మృతితో 4 దశాబ్దాల పాటు జాతి జీవితంలో ప్రముఖపాత్ర వహించిన గొప్ప నాయకున్ని భారత దేశం కోల్పోయింది- రాజర్షిలా అగుపించుటేగాక అట్టి పవిత్ర జీవితాన్ని గడిపినవాడు టాండన్- హిందీభాషకు అయనచేసిన సేవ అమోఘమైనది- హిందీ రాష్ట్రభాష స్థాయినందుటకు టాండన్ కూడా కారకుడనుటలో సందేహంలేదు- గొప్ప వక్తగా గూడ అయన ప్రసిద్ధినందారు. రాజ్యాంగ నిర్మాణ సభలో అయన ఉపన్యాసం విన్నవారు యెన్నటికీ ఆ ఘట్టాన్ని మరువలేరు- 1961 లో భారత రత్న బిరుదాన్నందారు- మాజీ రాష్ట్రపతి డా॥ ప్రసాద్‌కు టాండన్ వన్నిహిత స్నేహితుడు- టాండన్ ధర్మ, అహింసలను పాటిస్తూ చర్మంతో తయారు చేసిన చెప్పులను గూడ తొడిగేవాడు కాదు.

జీవిత సంగ్రహం

బాబూపురుషోత్తమదాస్ టాండన్ 1882 లో అలహాబాదు నగరంలో ఖాత్రీ కుటుంబంలో జన్మించాడు- జాతీయ కాంగ్రెస్‌లో చాలా కాలం నుండి సభ్యుడు-

అలహాబాదులోనే విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తి సేకరించాడు. 1914-18 వరకు పంజాబులోని నభాకాష్ట్రంలో న్యాయ మంత్రిగా పనిచేశాడు. 1919 లో రౌలట్ బిల్లు వ్యతిరేకోద్యమంలో పాల్గొన్నాడు. 21లో న్యాయవాద వృత్తిని వదలి పూర్తిగా అసహాయోద్యమములో చేరాడు- కొంతకాలము పంజాబు నేషనల్ బ్యాంకు మేనేజరు, కార్యదర్శిగా పనిచేశాడు. 1899 నుండి యే కాంగ్రెసు సభ్యుడుగా ఉంటూ ఉత్తర ప్రదేశ్ లో కాంగ్రెసును పటిష్టపరచ మొదలాడు- 1928, 48లో ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా పనిచేశాడు- ఏ-ఐ-సి-సి- వర్కింగ్ కమిటీలో చాలాకాలం సభ్యుడుగానున్నాడు. 1950లో టాండన్ రాజకీయజీవితము ఉచ్ఛస్థితి నందింది- కానిఆయన హయాంలో సంస్థలో విభేదాలుతలెత్తి ప్రముఖ నాయకులయిన జె-బి- కృపలాని, రఫీ అహ్మదు కిద్వాయ్ తదితరులు వైదొలగారు- ప్రధాని నెహ్రూతో స్వల్ప విభేదాలు వచ్చి పదవీకాలం ముగియకుండానే అధ్యక్ష పదవినుండి టాండన్ తొలగాల్సి వచ్చింది. కాంగ్రెసు చరిత్రలో యిది మరపురాని ఘట్టం.

సంస్థాగత విషయాలలోను, పరిపాలనా విధానాలలోను టాండనుకు నెహ్రూతో విభేదాలు కలిగాయి. పార్టీపట్ల నెహ్రూ విధానం, హిందీని జాతీయ భాషగా ప్రవేశపెట్టాలన్న టాండన్ అభ్యర్థన మొదలైనవి వారి అనుచర్య

రాజీనామా యిచ్చాడు నెహ్రూ- 1961 సెప్టెంబర్ 6 న కాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించాడు- నెహ్రూ వర్కింగ్ కమిటీకి రాజీనామా యిచ్చి నందున తాను అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చుటకన్నా గత్యంతరం లేదని టాండన్ రాజీనామాలో పేర్కొన్నాడు- కె- బి- కృపలానిని వర్కింగ్‌కమిటీలో చేర్చాలనినెహ్రూ పట్టుదల కాని టాండన్ అందుకు గౌరవించక స్వయంగా రాజీనామా యిచ్చారు.

స్వాతంత్ర్య పోరాట సందర్భంగా యెన్నో పర్యాయాలు జైలుకు వెళ్ళాడు- 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొంటే 7 వ పర్యాయం అరెస్టుచేసి ఆగస్టు 1944 లో విడిచారు- అదియే అఖరు జైలుయాత్ర- 1951-52 జనరల్ యెన్నికల్లో లోకసభకు యెన్నికయ్యాడు- 1957 లో పోటీచేయలేదు. కాని రాజ్యసభకు నామినేట్ చేయబడ్డాడు- హిందీ సాహిత్య సమ్మేళనాన్ని టాండన్ స్థాపించాడు- దీనిని జాతీయ సంస్థగా గుర్తిస్తూ మొన్ననే పార్లమెంటులోబిల్లు ఆమోదింపబడింది-

సంతాప ప్రకటనలు

న్యూఢిల్లీ, జూలై 1

ప్రధాని నెహ్రూ, ఉపాధ్యక్షులు డాక్టర్ జాకీర్ హుసేన్ అలహాబాద్ జిల్లా మెజిస్ట్రేటు ద్వారా టాండన్ కుటుంబానికి సంతాప సందేశాన్ని పంపారు-

ఒరిస్సా ముఖ్యమంత్రి బిజయానంద పట్నాయక్ కటక్‌నుండి పురుషోత్తం దాస్‌కు శ్రద్ధాంజలి సమర్పిస్తూ గొప్ప ఆత్మ మనల విడనాడిందన్నారు- టాండన్ గొప్ప స్వాతంత్ర్య యోధుడని వారి ఉన్నత సాంప్రదాయాలు త్యాగశీలాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని అన్నారు-

పురుషోత్తమదాస్ టాండన్ మృతికి విచారాన్ని వ్యక్తంచేస్తూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ దిగువ టెలిగ్రాము పాట్నానుండి పంపారు-

"రాజర్షి టాండన్ అస్తమయం వల్ల ప్రజాహితరంగంలో అనమాన సేవా త్యాగ శాలురాలుగల మహనీయుని కొరత ఏర్పడింది- వారి ఆత్మ మనఅందరికి మార్గదర్శకంగా ఉండుగాక- భగవంతుడు ఈ నష్టాన్ని భరించే శక్తిని మనఅందరికి ఇచ్చుగాక.

ఈ టెలిగ్రాం పురుషోత్తమదాస్ టాండన్ కుమారుడు డా॥పురుషోత్తమదాస్‌కుపంపబడిందిబిహార్ హిందీసాహిత్య సమ్మేళన అధ్యక్షుడు లక్ష్మీనారాయణసుధాంశుగూడా టాండన్ హిందీ భాషాభివృద్ధికి చేసిన సేవను కొనియాడుతూ సందేశం పంపాడు. కేంద్ర హోం మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఢిల్లీనుండి సంతాపాన్ని తెలుపుతూ త్యాగంలోను దేశంకై బాధలు పడటంలోను టాండన్‌తో సమానమయిన వారు లేరన్నారు. తమ అభిప్రాయాలతోను ఆలోచనలలోను గొప్పనిర్భీకులన్నారు. గొప్ప పురుషుని కోల్పోయామన్న విచారాన్ని వ్యక్తంచేశారు-

జమ్మూలో భూకంపపు తాకిడి

జమ్మూ, జూలై 1

ఇక్కడికి 165 మైళ్ళ దూరములోగల రెష్వార్ పట్టణం భూకంపపు తాకిడికిగురయింది. ఈ తాకిడి తీవ్రంగానే ఉన్నదని తొమ్మిది సెకండ్ల కాలం కొనసాగిన ఈ అదురు వలన కొన్నిఇండ్లు కూలిపోయాయని చాలా ఇండ్ల గోడలు పీటలు జారాయని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంకు త్వరలో యేర్పాటు

రాష్ట్ర సహకారసంస్థల రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం సూచన

హైదరాబాద్, జూలై 1

హైదరాబాదు కోపరేటివ్ ఎపెక్సు బ్యాంకు, ఆంధ్రాస్టేట్ కోపరేటివ్ బ్యాంకు త్వరలోనే విలీనీకరణ మొనర్చబడతాయని రాష్ట్ర సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన ఒకసభలో వెల్లడించారు.

రెండు సహకార బ్యాంకుల విలీనీకరణతో యేర్పడే విస్తృతబ్యాంకు ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంకుగా పేర్కొనబడుతుందని చెప్పారు. ఈ బంటబ్యాంకులలో పనిచేయు సిబ్బంది హక్కులు మొదలైనవి పరిరక్షించబడగలవని ఆయన హామీ యిచ్చారు.

హైదరాబాదు కోపరేటివ్ ఎపెక్సు బ్యాంకు నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీయుతులు బి నరసింహారెడ్డి, వి. తిరుపతిరావు ప్రభృతులను అభినందించుటకు యీ సభ యేర్పాటు చేయబడినది.

గాడ్గిల్ రాజీనామా పంజాబ్‌కు నష్టదాయకమే

ముఖ్యమంత్రి కైరాన్ వివరణ

చండిగఢ్, జూలై 1

పంజాబ్ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ రాజీనామోదంతంపై ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ వ్యాఖ్యానిస్తూ గాడ్గిల్ మతరహిత ప్రజాస్వామ్యానికి చిహ్నమని, ఆయన యెడల గౌరవ భావం గలవారిలో తానుగూడ ఒకడనని అన్నారు.

గాడ్గిల్ లో యెన్నో సద్గుణాలున్నాయి. ఆయన యెప్పుడు రాష్ట్రాన్ని నడపలేనన్నట్టేనని, ఆయనతో తన ప్రభుత్వానికి సత్సంబంధాలే యుండినవని ముఖ్యమంత్రి తెలిపారు.

గాడ్గిల్ రాజీనామా ప్రతి తనకు అందిందని ముఖ్య మంత్రి చెప్పారు. కాని అందలి అంశాలను బయటపెట్ట నిరాకరించారు.

రాష్ట్రమంతటా సంతాప దినంగా పరిగణన

డాక్టర్ రాయ్ మృతి తీరని లోటని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, జూలై 1

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ మృతికి రేపు రాష్ట్రమంతట సంతాపదినంగా పరిగణించుటకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ రేపు మూసివేయబడతాయి. జాతీయ పతాకాలు అవనతం చేయబడతాయి.

శాసనసభ రేపుసమావేశమైనపుడు డా॥ రాయ్ మరియు పురుషోత్తందాస్ టాండన్ మృతిపట్ల సంతాప తీర్మానాలను సభా నాయకుడు ప్రవేశపెడతారు.

డా॥ బి. సి. రాయ్ మరణవార్త విని మిక్కిలి విచారం కలిగిందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సదార్ సందేశం పంపారు. డా॥ రాయ్ స్వాతంత్ర్య యోధుడు, దేశభక్తుడు, సమర్థవంతమైన పరిపాలకుడేగాక గొప్ప డాక్టరని గవర్నర్ సందేశంలో పేర్కొన్నారు. రాయ్ మృతి వల్ల దేశానికి ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌కు తీరని నష్టం కలిగిందని గవర్నర్ సంతాపం తెలిబుచ్చారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రజలు, వాతరపున డా॥ రాయ్ కుటుంబానికి, పశ్చిమ బెంగాల్ ప్రజలకు సానుభూతిని తెలియజేస్తున్నాని గవర్నర్ సందేశంలో పేర్కొన్నారు. టాండన్ మృతివల్ల మనం ఒక గౌరవనీయ నాయకుడినికోల్పోయామని గవర్నర్ అన్నాడు.

డా॥ బి. సి. రాయ్, పురుషోత్తం దాస్ టాండన్ మృతివల్ల దేశానికి అపార నష్టం కలిగిందని డా॥ బి. రామకృష్ణారావు ఎం. పి. అన్నారు మకుటంలేని బెంగాల్ రాజైన డా॥ రాయ్ 81 వ జన్మదినమైన నేడు మృతిచెందుట విని మిక్కిలి విచారం కలిగిందని, జీవితమంతా దేశ సేవ కంకితం చేశారని డా॥ రాయ్ మృతిపట్ల పంపిన సందేశంలో డా॥రావు పేర్కొన్నారు. టాండన్ పవిత్ర జీవితాన్ని గడపిన ప్రముఖ వ్యక్తియని డా॥ రావు అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి డా॥ బి. సి. రాయ్, పురుషోత్తమదాస్ టాండన్ మృతికి సంతాపం తెలుపుతూ యిద్దరు స్వాతంత్ర్య యోధులను కోల్పోయామన్నారు. స్వతంత్ర భారత నిర్మాణానికి అన్ని విధాలా కృషిచేసి స్వాతంత్ర్యానంతరం వారు మనకు మార్గదర్శకత్వం వహించారు. రెండు నక్షత్రాలు ఒకే రోజు రాలిపోయాయి అందువల్ల మనకు విపరీత దుఃఖం కలుగుచున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ హెచ్. సి పాడా ఎం పి డా॥ రాయ్‌గొప్పముఖ్యమంత్రియైనందున బెంగాల్ రాష్ట్రం యెప్పుడూ ఒక సమస్య కాలేదు అన్నారు టాండన్ రాజర్షిలాంటివాడని ఆయన మృతివల్ల నిరాడంబర రాజకీయ నాయకుడు మనకు కరవయ్యాడని పాడా తెలిపారు.

శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఉత్తరప్రదేశ్ సభాపతిగా టాండన్ సేవలను కొనియాడారు. డా॥ రాయ్ మరణంవల్ల భారతీయ రాజకీయ రంగంనుండి ఒక ప్రముఖ వ్యక్తి తొలగిపోయాడని రెడ్డిగారన్నారు.

ప్రహ్మానంద గురుకుల్ ఆశ్రమం

మెదక్ జిల్లా నాచవరంలో శంకుస్థాపన

మెదక్, జూలై 1

మెదక్‌జిల్లాలో నాచవరం గ్రామములో గతవారం యునకుల కార్యక్రమాల డైరెక్టర్ శ్రీ డి-యల్-ఆనందరావు బ్రహ్మానంద గురుకుల్ ఆశ్రమమునకు ప్రారంభోత్సవం చేశారు- 12 ఎకరాలభూమి యిందు నిమిత్తము శ్రీ ఎస్-చంద్రమౌళి అనుగ్రామస్థుని చే విరాళమివ్వబడినది- స్టేట్ సాంఘిక విద్యాసంఘపుసభ్యులు శ్రీ బాల్ రెడ్డి, వర్గల్ బ్లాక్ బి.డి.ఓ. శ్రీ తాహార్, ఎస్-ఈ-ఓ శ్రీ ప్రసాదరావు ప్రభృతులు శ్రీ చంద్రమౌళి త్యాగాన్ని ప్రశంసించారు. ఆశ్రమ కమిటీ అధ్యక్షులు శ్రీ కోటాటి నారాయణరావు, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కేసర్ హనుమాన్, ఆశ్రమ లజ్యాలనువివరించారు-శ్రీ రెన్నకృష్ణ భాగవతార్ చే హరికథాకాలక్షేపము జరిగినది.

ఈఆశ్రమములో మాధ్యమిక తరగతుల వరకు సాధారణవిద్య, నిర్మాణాత్మక కార్యక్రమములతో శిక్షణ యివ్వబడుచు చుట్టుపట్ల 8 గ్రామాలకు తమ కార్యక్రమాలు విస్తృతము చేయబడుతవి- (ప్ర-వి)

త్రివేంద్రమ్‌లో ప్రదర్శనలు

త్రివేంద్రమ్, జూలై 1

త్రివేంద్రమ్ సెంట్రల్ స్టేషన్‌లో వెళ్ళే రైలును కదలనివ్వకుండా ప్రదర్శనల జరిపిన 24 గురు వ్యక్తులు పోలీసులు అవలుతీసుకొని వెళ్లివదలారు- వీరికి ఈతడవ ఇట్టి చర్యకు దిగకుండా పోలీసులు హెచ్చరిక చేశారు- రైలు ఛార్జీల హెచ్చింపునకు నిరసనగా ఈ ప్రదర్శనలు జరుపబడినవి-

పాకిస్తాన్ సీటోనుండి వైదొలగుతుందట

లాహోర్ సివిల్ అండ్ మిలిటరీ గజెట్ కథనం

కరాచి, జూలై 1

పాకిస్తాన్ త్వరలో రక్షణ ఒప్పందాలనుండి ముఖ్యంగా సీటో నుండి వైదొలగగలదని లాహోర్ సివిల్ అండ్ మిలిటరీ గజెట్ ప్రకటించింది- సీటోలోను సెంటోలోనుపాకిస్తాన్ ఉండటంవల్ల దానికి ఏ కీడుగాను ప్రయోజనం కలుగడంలేదన్న అభిప్రాయం ప్రజలకున్నది. అందువల్ల పాశ్చాత్య దేశాల విధానములో ఇట్టి మార్పు అనివార్యం అని ఈ పత్రిక సూచిస్తున్నది- పాకిస్తాన్ ఇరాన్‌తోనంయుక్త రక్షణ ఒప్పందాన్ని చేసుకోగలదట గూడా-

అఖిల భారత హిందూమహాసభ

బారెల్లి, జూలై 1

అఖిల భారత హిందూమహాసభ వర్కింగ్ కమిటీ నిన్న ఇక్కడ రెండు రోజుల సమావేశాన్ని ప్రారంభించింది- ఈ కార్యవర్గం భారత విదేశాంగ విధానం ఇండియా పాకిస్తాన్‌ల మధ్యగల ఉద్రిక్తత పరిస్థితిని చర్చించింది.

సమావేశానికి మహంత్ దిగ్విజయనాథ్ అధ్యక్షత వహించారు- బ్రిటన్ యు నైటెడ్ స్టేట్స్ కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో పాకిస్తాన్‌కు అనుకూలముగా వ్యవహరించడంపై ముఖ్యంగా అమెరికా ద్వంద పాత్రను వహిస్తుండటంపై ఆందోళనను, ఆశ్చర్యాన్ని ప్రకటించింది-

డాక్టర్ రాయ్‌మృతి బాధలో విచారంలో ముంచివేసిందని ప్రధాని నెహ్రూ

కలకత్తా, జూలై 1

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నేటి మధ్యాహ్నం 12-5 గంటలకు దివంగతులైనారు.

వాతావరణంలో ఆకస్మిక మార్పువల్ల డా॥ రాయ్ పరిస్థితి మిక్కిలి నీరసించి మృత్యు కారణమైందని ఆయన కార్యదర్శి తెలిపారు.

డా॥ రాయ్ భౌతికకాయం వారి ఇంటినుండి ఈసాయంత్రం ఆరు గంటలకు అసెంబ్లీ భవనంవద్దకు ప్రజలదర్శనార్థము తీసుకొని వెళ్ళబడింది- ఈ రాత్రి అక్కడ ఉంచినతర్వాత రేపు ఉదయము ఆరున్నర గంటలకు ఊరేగింపుద్వారా కేవరట్ల శ్మశాన వాటికకు దహనక్రియలకై తీసుకో పోతారు-

ఉదయం డా॥ రాయ్ పరిస్థితి విషమించిందనువార్త నగరంలోవ్యాపించగానే పలువురుఆతురతతో ఆరోగ్యాన్ని గూర్చి యెప్పటికప్పుడు తెలుసుకో మొదలు పెట్టారు. నేడే డా॥ రాయ్ 81 వ జన్మదినమైనందున ఉదయము పెక్కుసభలు జరుపబడినవి. పలువురు జన్మదిన శుభాకాంక్ష లందజేయుటకు నివాసగృహానికి వెళ్ళారు.

మరణవార్త వినగానే రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ డా॥ రాయ్ గృహానికి వెళ్లారు. వెంటనేమరణ వార్తనుప్రధానికి, టెలిఫోన్ లోతెలిపిరి

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రాష్ట్రములో యీ వారాన్ని విచార వారముగా ప్రకటించింది.

రాష్ట్రపతి నిన్ననే యిచటికి వచ్చారు. కలకత్తా హైకోర్టు కళాశాల వుత్సవాలకు యీ మధ్యాహ్నము రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరుపాల్సి యుండింది. సాయంత్రం డా॥ రాయ్ 81 వ జన్మదినోత్సవానికిగూడ వారు అధ్యక్షత వహించాల్సియుండింది కాని రాష్ట్రపతి కార్యక్రమాలన్నీ రద్దు చేయబడ్డాయి-

మరణవార్త విని అందరికన్నా మొదట పశ్చిమబెంగాల్ పి- సి- సి- అధ్యక్షుడు అతుల్యఘోష్ వెల్లింగ్టన్ లోని డా॥ రాయ్ నివాసగృహానికి వెళ్లారు- మరణవార్త నగరంలో కార్చిచ్చులా వ్యాపించింది- ప్రజలు తండోపతండాలుగా రాయ్ గృహానికి రాముందలెట్టారు-పోలీసు యింటి చుట్టూ గట్టి బందోబస్తు చేసింది-

డా॥ రాయ్ మరణించిన వెంటనే ప్రార్థనాసమావేశం జరుపబడింది- డా॥ రాయ్ మరణానికి సంతాప సూచకంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను రేపు మూసివేయాలని కేంద్రప్రభుత్వం ప్రకటించింది- రెండు రోజులు కేంద్ర ప్రభుత్వ భవనాలపై పతాకాలు సగందించబడియుంటాయి.

ఒరిస్సాలోగూడ 8 రోజులపాటు విచారం తెలిబుచ్చబడునని ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ప్రకటించారు- ఉదయంపూట పతాకాలు సగంవరకే యెగురవేయబడతాయి- 81 వ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు పంపిన పట్నాయక్‌కు కొద్ది సేపట్లోనే మరణవార్త తెలిసి కుమిలిపోయారు- మరణవార్తవిని సంతాపము తెలుపుతూటెలిగ్రాం పంపారు-

డా॥ రాయ్ మరణవార్త తెలియగానే ప్రభుత్వ భవనాలన్నిటిపై పతాకాలు సగంవరకు దించబడ్డాయి- నగరంలోని కార్యక్రమాలన్నీ రద్దు పరచబడ్డాయి- డా॥ రాయ్ మృతిపట్ల సంతాపసూచకముగా రేపురాష్ట్రమంతటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడతాయి-

జూన్ 28 న డా॥ రాయ్ అస్వస్థులయ్యారు- నాటిమండి యింటినుండి కదలలేదు- ఆరోగ్యం కొంత చెడ్డదింపచున్నందున యింటి దగ్గరే యుండి అధికారపనులు చూసుకునేవారు- ఈ మధ్య మంత్రిమండలి సమావేశంగూడ జరిపారు- నిన్న రాష్ట్రపతి యిచటికి రాగానే ముఖ్యమంత్రిని దర్శించి ఆయన చాలావరకు కోలుకున్నట్లు విలేఖరులకు చెప్పారు-

కేంద్ర హోంమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, జూలై 1

డాక్టర్ బి. సి. రాయ్ మృతి వార్త వినగానే కేంద్ర హోం మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి డాక్టర్ రాయ్ మృతి తమకు గొప్ప అనురుపాటును ఆశ్చర్యాన్ని కల్గించిందన్నారు. రాజకీయాలలోను తమ వృత్తిలోను డాక్టర్ రాయ్ ఉన్నత స్థానాన్ని ఆక్రమించారని ఇది పశ్చిమ బెంగాల్‌కు తీరని నష్టమన్నారు- డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పాట్నా నుండి పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజావాయిడుకు పంపిన టెలిగ్రామ్‌లో డాక్టర్ రాయ్ మరణవార్త తమకు గొప్ప విచారాన్ని కల్గించిందని ఈ విషాదాన్ని ఒక్క బెంగాల్ రాష్ట్రమేకాక పూర్తి దేశం పొందుతున్నదని తెలిపారు-

నాసర్ ప్రతిపాదించిన అరబ్ రిపబ్లిక్ ఛార్టర్

జాతీయ కాంగ్రెస్‌చే ఆమోదం

కైరో, జూలై 1

దేశభవిష్యత్తుపై ప్రెసిడెంట్ నాసర్ ప్రతిపాదించిన జాతీయ ఛార్టర్‌ను సంయుక్త అరబ్ రిపబ్లిక్ జాతీయ కాంగ్రెసు గత రాత్రి ఆమోదించింది.

గత మేలో జాతీయ కాంగ్రెసు సమావేశములో ప్రెసిడెంట్ నాసర్ ఛార్టర్‌ను ప్రతిపాదించారు. అరబ్ సోషలిజంపై నాసర్ అభిప్రాయాలు, పెక్కు దేశసమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన చర్యలు ఛార్టర్‌లో యున్నవి. 1750 మంది సభ్యులుగల జాతీయ కాంగ్రెసు 11 సమావేశాలలో ఛార్టర్‌ను చర్చించి గత రాత్రి ఆమోదించింది. ఛార్టర్ ఆమోదాన్ని రిపోర్టింగ్ కమిటీ అధ్యక్షుడు డాక్టరు సులేమాన్ హుసేన్ ప్రకటించాడు.

"ఈతిప్పులోని అరబ్ జాతి నిర్మిస్తున్న సమాజము ఇరవై అరబ్ దేశాలకు ఆదర్శవంతంకాగలదు. దురాక్రమణ దాడులనుండి పాలస్తీనాను విమోచనము పొందించుట, పాలస్తీనాలో వలస పాలనను అంతమొందించుట, సంపూర్ణ స్వాతంత్ర్యానికి అల్జీరియా ఉద్యమాన్ని బలపరచుట, అల్జీరియా దక్షిణ భాగంలో అన్ని విధాలైన రాచరికాన్ని వ్యతిరేకించుట ఛార్టర్ ముఖ్య ఉద్దేశం. ఈ విధంగా సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను పటిష్టం చేయాలని డా॥ హుసేన్ చెప్పాడు.

అరబ్ రిపబ్లికు తటస్థ దేశముగా యుంటూ వలస పాలనను వ్యతిరేకిస్తూ అంతర్జాతీయశాంతి, సహకారాలకు కృషి చేయగలదని అయన తెలిపాడు.

అరబ్ రిపబ్లికు అధికారమతంగా ఇస్లాంను ప్రకటించాలని, అధికారభాషగా అరబ్బీనిప్రవేశపెట్టాలని, ముస్లిములకు, క్రైస్తవులకు నిర్బంధంగా మత విద్యా బోధన జరగాలని తన కమిటీ సూచించిందని డా॥ సులేమాన్ అన్నాడు.

స్త్రీ, పురుషుల సమానత్వంమిక్కిలి అవసరం. అరబ్ సామ్యవాద సమాజం స్త్రీకి పురుషునితో సమాన స్థాయి నిస్తుందని డా॥ హుసేన్ చెప్పాడు.

ఛార్టర్ ప్రకారం వ్యవసాయదారులు, కార్మికులు రాజకీయ, యితర సంస్థల్లో సగం స్థానాలు పొందుతారు.

వేదవారికి అందు బాటులో ఉండేఇళ్లు

హౌజింగ్ బోర్డ్ నిర్మించాలని గృహనిర్మాణ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సూచన

హైదరాబాదు, జూలై 1

నేటి ఉదయం యాఖూత్‌పురలో హౌజింగ్‌బోర్డుచే నిర్మింపబడనున్న కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేసిన సందర్భంలో గృహ నిర్మాణము మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రసంగించుచూ పేదవారికి చెలకు నాలుగు అణాలనుండి ఎనిమిదణాల కిరాయలోగా యింటి కిరాయ చెల్లించుటకదనుగ గృహ నిర్మాణము జరుగాలియు, హౌజింగ్‌బోర్డు నిర్మాణ వ్యయములో పొదుపు చూపాలని ఉద్ఘాటించారు. మ్యునిసిపల్ కార్పొరేషన్, ప్రభుత్వము కూడ గృహ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలని వక్కాణించారు. మురికివేటల నిర్మూలన పథకము క్రింద పేదవారికి ఆధునిక సౌకర్యాలు కలిగించాలని ప్రజలు, ప్రభుత్వము సంయుక్త కృషి చేయాలని అభ్యర్థన గావించారు. హౌజింగ్ బోర్డు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో బోర్డు కార్యాలయములో వేటి సాయింత్రము ఏర్పాటు చేయబడిన విందులో హౌజింగ్‌బోర్డు వైస్ చైర్మన్ శ్రీ ఎ. రామచంద్రరెడ్డి శీఘ్రగతిని, తక్కువ వ్యయముతో గృహముల నిర్మాణము చేయటం తమ ధ్యేయమనియు, బోర్డు సిబ్బంది ప్రజాసేవకై దీక్షతో పనిచేయాలనిరోరారు. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తమ ప్రసంగంలో కార్మికుల గృహ నిర్మాణమునకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు- బోర్డు రెండు సంవత్సరముల కృషిని అభినందించారు. బోర్డు సభ్యుడు శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్ కృతజ్ఞతా వందనములు తెల్పారు. (ప్ర. వి.)

ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

హైదరాబాదు, జూలై 1

పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం దాస్ టాండన్ మృతికి సంతాప సూచకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేపు ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటికి సెలవు ప్రకటించింది.

వీరి మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ప్రజల సంతాపాన్ని వ్యక్తీకరిస్తూ అసాధారణ గజెటులో ప్రకటన చేయబడింది.

ప్రొఫెసర్ రంగా నిరశన దీక్ష

హైదరాబాదు, జూలై 1

స్వతంత్రపార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ రంగా ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు హెచ్చింపుబిల్లుకు ఆమోదం సూచనగా పదిరోజులనిరశనదీక్షనుపూనవచ్చునని శాసనసభలోస్వతంత్రపార్టీ సభ్యుడగు పి.కె-నారాయణరెడ్డి నేడుతెలిపాడు-

ఆడి పాడండి!

హిందీ చలన చిత్ర రంగములో పేరొందిన కుమారి మీనా ముంతాజ్ చేసే ప్రత్యేక నృత్యానికి లయబద్ధంగా పాడిచేసిన అశ్వత్థామ; శ్రీ కొసరాజు వారి "తప్పుడు తప్పుడు తప్పుడులే!" అనే పాటకు అనుగుణంగా— మృదు మధురంగా వుండి మీ హృదయాలచేత ఆటలాడిస్తుంది, మనసులతో రాగాలు తీయిస్తుంది, ఈ మహత్తరానుభూతిని పొందాలంటే—నవజ్యోతి ఫిలిమ్స్ వారి "కలిమి లేములు" చూడండి! నేడే చూడండి!!

సాగర్ ఆటలు: 2-30, 6-00 9-30

అజంతా ఆటలు:

రాజధానిలో ఇళ్ళ ఎద్దడి సమస్య

పరిష్కారానికి ప్రధాన మంత్రి సూచన

న్యూఢిల్లీ, జూలై 1

రాజధానిలో ఇళ్ళకొరతను తీర్చగలందులకై పెక్కు అంతస్తులుగల భవంతులను నిర్మించాలని ప్రధాన మంత్రి అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. న్యూఢిల్లీలో ఇళ్ళ అద్దెలు మిన్నంటుతున్నాయనీ, కొందరు దూత్య ప్రతినిధులు కూడా అద్దెలు మండిపోతున్నాయని తనకు ఫిర్యాదు చేశారని ప్రధాన మంత్రి కేంద్రవర్కు గృహనిర్మాణ, సరఫరా శాఖ మంత్రికి ప్రాసిన లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. ప్రధాన మంత్రి సూచనపై రింగు రోడ్డులో పెక్కు అంతస్తులుగల భవనాలను నిర్మించటానికి వర్కు, గృహనిర్మాణ, సరఫరా మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ భవనాలలో లిఫ్టులు ఏర్ కండిషనింగు సౌకర్యాలు అమర్చబడతాయి. ఈ పథకం ప్రకారం ఒక ఎకరంలో 18 లేక 24 భవనాలు నిర్మించబడతాయి. పథకాలను నిశిత పరిచిన వెంటనే భవన నిర్మాణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలుస్తున్నది.

సెంట్రల్ రైల్వే కేంద్ర కార్యాలయం

నికింజాబాదులో నెలకొల్పాలని శ్రీ కె.ఎస్. నారాయణ విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 1

సెంట్రల్ రైల్వే కేంద్ర కార్యాలయాన్ని బొంబాయినుంచి నికింజాబాదుకు తరలించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. ఎస్. నారాయణ నిన్న శాసనసభలో సూచించారు. బడ్జెటుపై చర్చ సందర్భంలో ఆయన యీ సూచనను చేస్తూ బొంబాయిలో రెండు రైల్వేల ప్రధాన కార్యాలయాలున్నాయని వానిలో ఒకటైన సెంట్రల్ రైల్వే కేంద్ర కార్యాలయాన్ని యిక్కడికి తరలించవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ చర్యవల్ల రాష్ట్రం యెదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం కావడానికి వీలవ్వవచ్చునని శ్రీ కె. ఎస్. నారాయణ పేర్కొన్నారు. నికింజాబాదు దేశం మధ్యలోవున్నదని యీ భౌగోళిక సౌకర్యంవల్ల రవాణా మరింత సులభతరం కాగలదని దక్షిణ రైల్వే ప్రాంతీయమండల మేర్పాటు చేయుటకు సాధ్యంకానిచో కనీసం దీనినైనా నెలకొల్పుటకు ప్రయత్నించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారాయన.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

ఆంధ్రప్రదేశ్ లో ప్రయోజనం పొందిన వారి వివరాలు

హైదరాబాద్, జూలై 1

ఉద్యోగ విధి నిర్వహణలో దెబ్బలు తగిన కారణంగా 1962 మే నెలలో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకంలో చేరిన 424 మంది భీమాదార్లకు రు. 9686,25 నగదు లభించినది. శాశ్వత అంగవైకల్య సహాయ నిధి నుంచి జీవిత పర్యంతం సహాయం పొందుతున్న వడమందీ, భీమాదార్లు మరణించినందున వారిమీద ఆధారపడి వుండి సహాయంపొందుతున్న 81మందీ వైదారిలో చేరి వున్నారు. సమీక్షా నెలలో 886 ప్రమాదాలు జరిగాయి. ఈ భీమా చేసిన శ్రీ కార్మికులు 89.4 మందిలోనూ 117 మంది మాతాశిశు సంరక్షణ సౌకర్యం క్రిందకు 144-12లు లభించాయి.

ఆంధ్రప్రదేశ్ లో ఈ పథకం క్రింద గల 82 డిస్పెన్సరీలలోనూ మే నెలలో 1,26,759 మంది వైద్యం చెయించుకున్నారు.

అయూబ్‌తో చర్చలకు ఇరాన్ రాజు రాక

రావల్పిండి, జూలై 1

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌తో చర్చలు జరిపేందుకై ఇరాన్ రాజు గత సాయంత్రం యిచటికి వచ్చాడు. ముర్రీలో జరుగనున్న యీ చర్చలు అతి రహస్యంగా వుంటాయి. పాక్ విదేశాంగ మంత్రి గూడ అందు పాల్గొనుటలేదు. రాజు రాక పుద్దేశ మేమిటో అతిరహస్యంగా వుంచబడింది. పాక్‌ను ఇరాన్ రాజు దర్శించుట యిది వాల్గవ పర్యాయం. నిన్న ఇచటికి రాగానే ఛార్ లాలా సైనికవిమాన కేంద్రంలో పాకు ప్రాగతం చెప్పి నేరుగా మురీకి తిసుక వెళ్ళాడు.

సెంటో పనిచేయుట లేనందున సంయుక్త రక్షణ ఒడంబడికను కుదుర్చుకొనుటకు పాయిచటికి వచ్చాడనిపాక్-అఫ్‌గాన్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించుటకు వచ్చాడనియు పలు విధాలుగా అంటున్నారు. మంగళవారం తిరిగి టెహరాన్ వెళ్తాడు.

నూతన పన్నులను వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు

ఉత్తరప్రదేశ్ సోషలిస్టుపార్టీ జరుపుతుందనిలోహియా ప్రకటన

అలహాబాదు, జూలై 1

ప్రదర్శనలను పోలీసు సహాయంతో తన ప్రభుత్వం అణచగలదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా వెదిరించినంతమాత్రాన సోషలిస్టుపార్టీ ప్రదర్శనలను మానదని క్రొత్త పాత పన్నులనుగూర్చి తన పార్టీ వ్యతిరేకించగలదని సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర్ లోహియా నిన్న యిచట ఒక బహిరంగసభలో ప్రకటించాడు.

నూతన పన్నులను వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు జరిపిన అణచుట తప్పదని శ్రీ సి. బి. గుప్త యీమధ్య ప్రకటించారు కాని అక్రమముఅన్యాయంగా విధించ తలపెట్టిన నూతన పన్నులను తీవ్రంగా ప్రతిఘటించాలని డా॥ లోహియా అభిప్రాయపడ్డాడు. ఉద్యమంలో యితర పార్టీలు గూడ పాల్గొనాలని ఆయన కోరాడు.

గ్రామాలలో సారాదాడులు, అరెస్టులు

హైదరాబాదు జిల్లా

అబ్కారీశాఖ సిబ్బందిచే

హైదరాబాదు, జూలై 1

కప్పల్ గూడా, పెద్దంచేరు, దర్గా, ఖలీజ్‌ఖాన్ గ్రామాలలో హైదరాబాదు జిల్లా అబ్కారీశాఖ సిబ్బంది సర్కిల్ యిన్సుపెక్టర్ శ్రీ గజానన్ ప్రసాదు నాయకత్వాన నిన్న ఉదయం జరిపిన సారాదాడులలో 265 గ్యాలనుల కాపు సారాయిని (గుడంబా) 10 వేల గ్యాలన్‌ల బెల్లపు ఊటను స్వాధీనం చేసుకొని 8 సారాబట్టీలను ధ్వంసం చేశింది. ఈ సందర్భంలో 10 అరెస్టులు జరిగాయి. చుట్టూ కొండలు, దట్టమైన అడవితో నిండివున్న ప్రాంతంలో యీ 10 మందిచే దొంగ సారాయితయారు చేయబడుచున్నది.

కాఫీఉత్పత్తి, వినిమయ దేశాల ఒడంబడిక

ముసాయిదాపై యీనెలనుండి న్యూయార్క్‌లో చర్చ

బెంగుళూరు, జూలై 1

ప్రపంచమండలి కాఫీ ఉత్పత్తి, వినియోగ దేశాల దీర్ఘకాల కాఫీ ఒడంబడిక ముసాయిదాను జూలై 9నుండి న్యూయార్క్‌లో ప్రారంభంకానున్న సమావేశం చర్చిస్తుంది. సమావేశంలో కాఫీ ఉత్పత్తి, వినియోగదేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యమున యీ సమావేశ మేర్పాటు చేయబడుచున్నది. ఇండియా కాఫీ బోర్డు అధ్యక్షుడు శ్రీ పాచ్. సీతారాంరెడ్డి భారత ప్రతినిధిగా అందు పాల్గొంటారు.

గద్వాలసమితి అధ్యక్షులుగా శ్రీసత్యారెడ్డి ఎన్నిక

(మా. వి.)

గద్వాల, జూలై 1

గద్వాల పంచాయతీసమితి అధ్యక్షులుగ శ్రీకృష్ణరాంభూపాల్ స్థానములో శ్రీ ధర్మవరం సత్యారెడ్డి ఎన్నుకోబడినారు. శ్రీ సత్యారెడ్డి గద్వాల పురపాలక సంఘాధ్యక్షులుగ కూడ నున్నారు

గత ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా శాసనసభకుగద్వాల నియోజకవర్గమునుండి పోటీచేసి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హాగా పుల్లారెడ్డిని చిత్తుగా ఓడించిన శ్రీ సత్యారెడ్డి మొన్నటి యెన్నికలలో కృష్ణరామ్ భూపాల్‌కు కాంగ్రెసు టికెట్ లభించగా యేకగ్రీవముగా యెన్నుకోబడునట్లు చేశారు. స్వతంత్రుగా పార్లమెంటుకు గద్వాల నియోజకవర్గము నుండి పోటీచేసి ఓడిపోయాడు.

శ్రీకృష్ణరామ్ భూపాల్ సమితి అధ్యక్షతకు యీమధ్య రాజీనామా సమర్పించగా ఆయనస్థానే సత్యారెడ్డి యేకగ్రీవముగా యెన్నికయ్యారు.

దిలీప్‌కుమార్‌కు జెకోస్లావేకియా గౌరవ డిప్లొమా

న్యూఢిల్లీ, జూలై 1

ప్రముఖ భారతీయ నటుడు శ్రీ దిలీప్ కుమార్‌కు జెకోస్లావేకియా అకాడమీ ఆఫ్ ఆర్సు ప్రత్యేక "గౌరవ డిప్లొమా"ను ఇచ్చింది. ఇచటికి సమాచార మందింది. దిలీప్‌కుమార్ "గంగా జమునా"లో చూపిన నటనా కౌశలాన్ని మెచ్చుకొని ఈడిప్లొమా ఈయబడింది. జూన్ 28న జెకోస్లావేకియాలోని భారత రాయబారి శ్రీ యం. పి. మాథుర్ బహుమతిని దిలీప్ కుమార్ వినాన స్వీకరించారు.

ఈమధ్య ప్రేగ్‌లో అంతర్జాతీయ ఫిల్మ్ ఉత్సవములో "గంగాజమునా"కు బహుమతి లభించింది.

లేఖావళి

మంత్రుల సమాధానాల తీరు

ఆర్యా!

శాసనసభలలో జరిగే చర్చలూ, తీర్పులూ చూస్తుంటే ప్రతిపక్ష సభ్యుల కంఠశోషల ఫలమేమైనా ఉందా? అని సామాన్యుడనుకొంటాడు. అయితే ప్రజానీకంలో వారి వాదనల నుద్బోధించి కూడగట్టుకుంటే వచ్చే ఎన్నికలలో యింకా కొన్ని సీట్లు హారుగెలవవచ్చు-అని అనవచ్చు. కాని అసమర్థనయేడ్చేపిల్లలకు పండుగవస్తే జిలేబి తిండువు అంటూ అన్నం తినిపించినట్లే ఉంటుంది.

ఇక శాసనసభలో యేది ప్రతిపాదింపబడినా కొద్దిరోజులు సమావేశాలలో సభ్యులందరూ ఒకరిని మించి మరియొకరు అనేకరకాలుగా విమర్శలూ, వ్యాఖ్యానాలూ, సవరణలూ చేయడమూ అందునై ముఖ్యముగా ప్రతిపక్షాలవారు కంఠశోషలు పెట్టుకొనడమూ ఆఖరున మంత్రిగారు తమ ప్రతిపాదనలకు సమయోచితముగా జవాబులయిచ్చి చేతులకడుగు కోవడమూ, ఓటింగుకు పెడితే పార్టీనిబంధనలతో పార్టీవారందరు చేతులెత్తవలె కాబట్టి మెజారిటీతో గెలవడమూ ఇది జరుగుతున్నది.

అయితే యితర పార్టీలవారి విమర్శలు యే కొన్ని అయినా సహేతుకాలు కావా? సవరణలన్నీ అయోగ్యములేనా? ఇంతవరకు ఎప్పుడయినా ప్రభుత్వేతర పార్టీల శాసన సభ్యుల అభిప్రాయాలనూ సవరణలనూ ప్రభుత్వము ఏమాత్రమైనా గుర్తించి స్వీకరించిందా? ఆవివరములను ప్రజలెన్నుకున్న ప్రభుత్వ నిర్వాహకులు ఆ ప్రజలకు ప్రకటిస్తారా?

ఈనెల 21 వ తేదీనాడు రెవిన్యూ మంత్రిగారు అసెంబ్లీలో రెవిన్యూ, తకావీ బకాయలు వసూళ్ళను గురించి సమాధానం చెప్పిన దానిలో భూమి పన్ను 675 లక్షలు వసూలు కావలసి ఉండగా 287లక్షలును ఋణాల రూపములో 456 లక్షలకుగాను 121 లక్షలు మాత్రమే వసూలు అయినదని రైతులను ప్రభుత్వం వత్తిడిచేయదలచలేదనటానికి ఇదే కారణమనీ అన్నారు.

బకాయాల మొత్తంలో తక్కువ మొత్తమే వసూలయింది అన్నంతవరకు యెవరికీ ఆక్షేపణ లేదు. కాని తక్కువమొత్తం వసూళ్ళు రైతులపట్ల ఉదారతకు చిహ్నమనడం సహేతుకం కాజాలదు.

బకాయాలు వసూలు చేయండని అధికారులకు ఉత్తర్వులిచ్చినవుడు రైతులలో తరగతులుగాచేసి ఫలానా తరగతి వారలనుండియే వసూలు చేయాలన్న "నోట్" ఏమైనా వ్రాశారా? లేకుంటే యెందుకు వసూలుకాలేదు? అధికారులు ప్రభుత్వ ఆర్డర్ లపట్ల నిర్లక్ష్యము చేస్తున్నారనీ, నిద్రపోతున్నారనీ అనవలసి వస్తుంది.

కాని వాస్తవములో అధికారు లతి విధేయతతోనే తమ అధికారమును అన్ని విధాలా ఉపయోగించి వసూలు చేసివారు. కాని యెవరివద్ద? అని విచారిస్తే వసూళ్ళ వేదీలూ, ఇచ్చిన వ్యక్తులూ, వారి అంతస్థులు ఇవ్వని వారెటువంటివారు? అనేవి మంత్రులు తెలుసుకుంటే అంత తక్కువ వసూలుకు కారణాలు తెలియ గలవు. మాకాలూకాకు ఆహ్వానిస్తున్నాం సత్యం తెలుసుకోడానికి. అయితే కారురోడ్లు విద్యుద్దీపాల నగరాల బహిరంగసభల ప్రసంగాలే ప్రమాణాలుగా కాకుగ్రామాలలోనికి వీలదైతాంగాన్ని అడగండి. ఎలా వసూలు చేశారు. ఎవరెవరివద్ద యెప్పుడెప్పుడు వసూలు చేశారో తెలుస్తుంది ఇది మంత్రులకు మాహృదయ పూర్వక అభ్యర్థనపూరిత అహ్వానము అంగీకరిస్తారా?

ఇట్లు

గొట్టిముక్కల కృష్ణమూర్తి

గద్వాల

రష్యాచే మరొక ఉపగ్రహం ప్రయోగం

మాస్కో, జూలై 1

మరొక కృత్రిమ ఉపగ్రహాన్ని రష్యా నిన్న ప్రయోగించింది. మార్చి 16 నుండి రష్యా ఉపగ్రహాల ప్రయోగాల వారంభించినప్పటినుండి నిన్నటికి మొత్తము 6 ప్రయోగాలు జరిగాయి. ఈ ప్రయోగాలు భూమి వాతావరణము పైపొరల పరిశీలనకు ఉద్దేశింపబడినవి. "కాస్‌మాస్ 6"అని నిన్నటి ఉపగ్రహానికి పేరుపెట్టబడిందట. ఇతర వివరాలేవీ తెలియలేదు.

నిజాం పంచదార ఫ్యాక్టరీ క్రషింగ్ మిల్లులశక్తి పెరుగుదల

హైదరాబాద్, జూలై 1

నిజాం పంచదార ఫ్యాక్టరీకి చెందిన రెండు క్రషింగ్ మిల్లులశక్తి రోజుకు 4200 టన్నులవరకు పెరిగింది. ఇంతకు క్రితం 3300టన్నులు మాత్రమే యుండేదట.



నైజీరియా ఎస్టాబ్లిష్‌మెంట్ మంత్రి మెహబూబ్‌గారికి నిన్న బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం ఇవ్వబడింది.

సీటో, సెంటో కూటములనుండి వైదొలగాలి

పాక్ ప్రభుత్వానికి మూడు ప్రముఖ ఇంగ్లీషు పత్రికల అభ్యర్థన

కరాచి, జూలై 1

సీటో, సెంటో కూటములు నిష్ప్రయోజనము అనవసరమైనవేగాకఅపాయకరమైనవని, కనుక పాకిస్తాన్ కూటముల నుండి వైదొలగాలని పాక్ ప్రముఖ ఇంగ్లీషు దినపత్రికలగు డాన్ (కరాచి), పాకిస్తాన్ టైమ్స్ (లాహోర్), సివిలియన్ మిలిటరీ గజెట్ (లాహోర్) సంపాదకీయాల్లో వ్రాశాయి.

రైల్వే ఛార్జీల హెచ్చింపునకు లక్నోలో నిరసన ప్రదర్శనలు

లక్నో, జూలై 1

ఎస్. టి. యు. సి. అనుబంధ ట్రేడ్ యూనియన్లకు చెందినసభ్యులు నిన్న యిచ్చట రైల్వేఛార్జీల హెచ్చింపువట్ల నిరసనగా నగర వీధులగుండా ఊరేగింపుతీసి ఉత్తర రైల్వే డివిజనల్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

బుద్ధ జయంతి ఉద్యాన వనంలో స్మారక చిహ్నం

నమోనాకు ప్రధాని ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 1

న్యూఢిల్లీ 9.0 ఎకరాల విస్తీర్ణం గల బుద్ధ జయంతి ఉద్యాన వనంలో నెలకొల్పే స్మారక చిహ్నం శాలుకు నమోనాకు ఇక్కడ గురువారం నాడు భారత ప్రధాన మంత్రి అమోదించారు. ఆ సమయంలో అక్కడ శ్రీమతి ఇందిరాగాంధీ కేంద్ర వర్కు, గృహ నిర్మాణ సరఫరా శాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా, శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, ఇతర వాస్తు శాస్త్రజ్ఞులు కూడా ఉన్నారు.

కేంద్ర వర్కు, గృహ నిర్మాణ సరఫరా మంత్రిత్వ శాఖలో ని ప్రత్యేక వాస్తు శాస్త్రజ్ఞుడు మాన్ సింగ్ ఎం. రాజా ఈ సమూనాను రూపొందించారు. ఈ స్మారక చిహ్నం 86 అడుగుల ఎత్తు ఉంటుంది. ఇది జల మధ్యంలో సుమారు 75 అడుగుల వ్యాసంతో నిర్మించబడే ధర్మ చక్రం పై ఏర్పాటు చేయబడుతుంది. ఈ స్మారక చిహ్నం బుద్ధ భగవానుని జీవితాన్ని, శాశ్వత దృక్పథాన్ని ప్రతిబింబిస్తేదిగా ఉంటుంది. ఉద్యానవన నిర్మాణంలో ప్రథమ దశ పూర్తి అయింది. రెండవ దశ నిర్మాణం సాగుతోంది. ఉద్యానవనం అభివృద్ధి, సంరక్షణ, నిర్వహణ నిమిత్తం, వర్కు, గృహ నిర్మాణ, సరఫరా మంత్రిత్వ శాఖ, వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రత్యేక సంఘాన్ని నెలకొల్పుతున్నాయి.

దిగుమతి లైసెన్సుల పునరుద్ధరణ

బొంబాయి, జూలై 1

ఇనుప పరిశ్రమలోని చెక్కుపైల్ యంత్రాలు, సహాయపరికరాలు, దిగుమతి చేసుకోడానికి లైసెన్సులను పునరుద్ధరించు కోడానికి లేక సవరణలు చేయించుకోడానికి తరుచుగా చెక్కు పైల్ కమిషనరు కార్యాలయానికి దరఖాస్తులు పంపుతూ వుంటారని బొంబాయిలోని దిగుమతుల ఎగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలర్ శ్రీ ఆ అధికారము ఉన్నదనీ, అందువల్ల అట్టివనులకు చెక్కుపైల్ కమిషనరు వద్దకు కాకుండా దిగుమతుల ఎగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలర్ కార్యాలయానికి వెళ్ళాలని చెక్కుపైల్ కమిషనరు కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఆకాశవాణి లలిత సంగీత కార్యక్రమాలు

కేంద్ర గాత్ర పరీక్షామండలి యేర్పాటు

న్యూఢిల్లీ, జూలై 1

ఆకాశవాణి ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తా, కేంద్రాలలో వాలుగు మాండలిక సంఘాలతో బాటు లలిత సంగీతానికి ఒక కేంద్రీ గాత్ర పరీక్షక మండలి యేర్పాటు చేయబడింది. ప్రతి కేంద్రంలో వుండే స్థానిక గాత్ర పరీక్షక సంఘాలు సిఫారుసు చేసిన లలిత సంగీత కళాకారుల గానాన్ని పునాదిగా కేంద్రమండలి మరొకసారి పరీక్షించి నిర్ణయాలు చేస్తుంది.

ఇంత వరకు శాస్త్రీయ సంగీత కార్యక్రమాలలో పాల్గొనే కళాకారులే ఉత్తర, దక్షిణ మాండలిక సంఘాలలో కేంద్రీ గాత్ర పరీక్షక మండలి వుండేది.

కొత్తగా యేర్పడిన లలిత సంగీత కళాకారుల దక్షిణ మాండలిక గాత్ర పరీక్షక సంఘంలో సభ్యులు వీరు:- శ్రీ యుతులు సి. హోనప్ప, భాగవతార్, బెంగుళూరు, ఎస్. బాలచందర్ మద్రాసు, వాసుదేవన్ నాయర్, వైలోమ్ (కేరళ) శ్రీమతులు ఎ అనసూయాదేవి మద్రాసు, చి. జయమ్మ బెంగుళూరు.

ధర్మవరంలో ప్రణాళికా ప్రదర్శనం

హైదరాబాద్, జూలై 1

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖకు చెందిన క్షేత్ర ప్రదర్శనల శాఖ ధర్మవరంలో జిల్లా పరిషత్తు పెకండరీ పాఠశాలలో "నవ భారత నిర్మాణం" అనే ఒక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రదర్శనం 1962 జూలై 5నుంచి 11 వరకూ ఏడు రోజులపాటు జరుగుతుంది. రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వుంటుంది.

వివిధ ప్రణాళికల క్రింద దేశం ఏ విధంగా అభ్యుదయ పథంలో పురోగమిస్తోందో ప్రజలకు తెలియజెప్పడమే యీ ప్రదర్శనం ఉద్దేశం. ప్రథమ ద్వితీయ ప్రణాళికల క్రింద భారతావని సాధించిన విజయాలనూ, తృతీయ ప్రణాళికలో పెట్టుకున్న లక్ష్యాలనూ వివరించే పటాలూ, భాష్టులూ, ఫొటోలూ, ట్రాన్స్‌పరెన్సీలూ, నమూనాలు యీ ప్రదర్శనంలో వుంటాయి. ప్రతిరోజూ ప్రణాళికలను గురించిన ఫిలిం ప్రదర్శనలు కూడా వుంటాయి.

కలకత్తాకు రాష్ట్రపతి రాక

కలకత్తా, జూలై 1

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న మధ్యాహ్నం ఇక్కడికి మూడు రోజుల మకాంపైరాగా ఘనమయిన స్వాగతం ఇవ్వబడింది

వీరికి హౌరా స్టేషన్‌లో గవర్నర్ పద్మజానాయుడు, పశ్చిమ బెంగాల్ ఆహార మంత్రి పి.సి. సేన్, కేంద్ర న్యాయమంత్రి అశోక్ సేన్, కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి హుమాయూన్ కబీర్ స్వాగతము చెప్పారు.

191 మహారాష్ట్ర విద్యార్థులకు కేంద్రం ఉచిత వేతనాలు

న్యూఢిల్లీ, జూలై 1

జాతీయ ఉచిత వేతనాల పథకము క్రింద మహారాష్ట్రకు చెందిన మరో 191 గురు విద్యార్థులకు కేంద్రం మెరిట్ ఉచిత వేతనాలిచ్చింది. విదర్భ బోర్డుకు చెందిన 48 గురు విద్యార్థులకు యిదివరకే ఉచిత వేతనాలు ప్రకటించబడ్డాయి. మహారాష్ట్ర విద్యాబోర్డుల 1962సం॥రాలు లివింగ్ పరీక్షపై నాధారపడి మరో 28 ఉచిత వేతనాలను తర్వాత ప్రకటిస్తారని ఒకపత్రికా ప్రకటనలో తెలుపబడింది.

మైసూరుకు మరో ఐదుగురు మంత్రులు

బెంగుళూరు, జూలై 1

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తన మంత్రిమండలిలో చేర్చుకునే మరో ఐదుగురి పేర్లు ప్రకటించారు. వీరినికల్పుకొని మంత్రుల సంఖ్య మొత్తం పదిహేను కాగలదు.

కొత్తమంత్రులు వీరు: శ్రీయుతులు బి-డి- జట్టి, ఇ- వారాయణ గౌడ (కోలార్), రామకృష్ణ హెగ్డె, కె పుట్టస్వామి, డి దేవరాజ అర్స్.

వీరి ప్రమాణ స్వీకారం సోమవారము జరుగుతుంది.

గృహనిర్మాణ పథకాల సత్వర నిర్వహణ

రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూలై 1

కేంద్ర ప్రభుత్వ సహాయంతో నిర్వహించబడుతున్న గృహ నిర్మాణ పథకాలను వేగవంతం పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యల విషయమై కేంద్రవర్కు గృహనిర్మాణ సరఫరా శాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా వివిధరాష్ట్ర ప్రభుత్వాలతోను చర్చలు జరుపుతున్నారు.

చాలా రాష్ట్రాలలో ఈ పథకాలు ఎంతో మందకొడిగాసాగుతున్నాయి. ఇదే రీతున నిర్మాణం పాగినట్లయితే ప్రణాళికా లక్ష్యాలను సాధించడం కష్టం అవుతుంది.

తృతీయ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో గృహ నిర్మాణం నిమిత్తం సుమారు రూ. 200 కోట్లు కేటాయించారు. వివిధ పథకాల క్రింద దాదాపు 9లక్షల ఇళ్ళ నిర్మాణానికి అవకాశం కల్పించబడింది.

శ్రీ మెహర్ చంద్ ఖన్నా ఈ రాత్రి సిమ్లాకు బయలుదేరి వెళ్ళుతున్నారు. సిమ్లాలో ఆయన నాల్గురోజులుండి పంజాబు గృహనిర్మాణ మంత్రితోను, హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరుతోను ఈ సమస్యను గురించి చర్చిస్తారు. సిమ్లాలో శ్రీ ఖన్నా రాష్ట్రపతినివాసను కూడా సందర్శిస్తారు. సిమ్లాలోని రాష్ట్రపతి నివాసాన్ని రాష్ట్రపతి ప్రభుత్వానికి అప్పగింతపెట్టిన విషయం పాఠకులు ఎరిగినదే. మంత్రి ఈ భవనాన్ని ఎలా వినియోగపరచవచ్చునో పరిశీలిస్తారు.

గృహనిర్మాణ సహకార సంస్థల సమాఖ్య

తెలంగాణాలో నెలకొల్పాలని శ్రీమాధవరావు అన్వారీసూచన

హైదరాబాద్, జూలై 1

తెలంగాణా ప్రాంతానికి చెందిన గృహనిర్మాణ సహకార సంస్థల ప్రతినిధుల సమావేశం నిన్న యిక్కడ హైదరాబాదు సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ కార్యాలయంలో శ్రీ మాధవరావు అన్వారీ అధ్యక్షతన జరిగింది. శ్రీ అన్వారీ సమావేశ ప్రతినిధులకు స్వాగతంచెప్పి గృహనిర్మాణ సహకార సంస్థలు ఎదుర్కొంటున్న యిబ్బందులను పేర్కొని ప్రభుత్వానికి వాటిని నివేదించుటకు యూనియన్ నిశ్చయించిందన్నారు. గృహనిర్మాణ సహకార సంస్థల సమాఖ్య నొకదానిని తెలంగాణాలో నెలకొల్పవలసిన అవసర మేర్పడిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. ఈ సమాఖ్యద్వారా సంస్థలు తాము యెదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వంద్వారా త్వరతో పరిష్కరించుకొనుటకు వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని శ్రీ అన్వారీ వెల్లడించారు.

గృహనిర్మాణ సహకార సంస్థలు యెదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను పేర్కొని ఒక సమగ్రమయిన విజ్ఞాపన పత్రాన్ని తయారు చేయుటకుసమావేశసభ్యులు నిశ్చయించారు భవిష్యత్తు కార్యక్రమం నిర్ణయించుటకయి త్వరగుర సభ్యులుగల ఒకసంఘం సమావేశంలో నియమించబడినది.

బొగ్గుఉత్పత్తి

విద్యుచ్ఛక్తి కొరతనివారణకు చర్యలు

న్యూఢిల్లీ, జూలై 1

తృతీయ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశించబడిన బొగ్గుఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు విద్యుచ్ఛక్తి కొరత అడ్డంకిగా వుందని దానిని నివారించేందుకు తక్షణం తగుచర్యలు తీసుకోవాలని భారత బొగ్గు వ్యవహారాల సమితి సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. యిక్కడ జరిగిన యీ సమావేశానికి కేంద్రగనులు, ఇంధనాల శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ అధ్యక్షత వహించారు.

కేంద్ర గనులు, ఇంధన మంత్రిత్వ శాఖ కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ, ప్రణాళికాసమితి ఈ సమస్యను ఉమ్మడిపరిశీలన జరిపి, నివారణ చర్యలను సూచించాలని కూడా అంగీకరించబడింది.

యు.ఎస్. అణ్వస్త్ర పరీక్షలకు నిరసన

నిరాయుధీకరణ శాంతి మహాసభలో తీర్మానం

హైదరాబాదు, జూలై 1

హైదరాబాదు పీస్ కౌన్సిల్ అధ్వర్యాన నిన్న నగరంలో జరిగిన నిరాయుధీకరణ శాంతి మహాసభలో అమెరికా పసిఫిక్ మహాసముద్రంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు ప్రారంభించినందుకు నిరసనను వ్యక్తంచేస్తూ ఒక తీర్మానం చేయబడినది ఈచర్య నిరాయుధీకరణ అమలుకు విశ్వశాంతి స్థాపనకు జరిగే కృషికి తీవ్రంగా దెబ్బ కొట్టడమేనన్న అభిప్రాయం తీర్మానములో వ్యక్తంచేయబడినది. ఈ మహాసభకు అఖిల భారత పీస్ కౌన్సిల్ అధ్యక్ష సమితి సభ్యులు శ్రీ ఫజల్ రహమాన్ అధ్యక్షత వహించారు.

అల్జీరియాలో ఒప్పిస్ జరిపిన విధ్వంసక చర్యలను ఖండిస్తూ మరో తీర్మానం సమావేశంలో చేయబడినది.

ప్రపంచదేశాలకు చెందిన మిలిటరీ బడ్జెట్లు పెరుగుతున్నందున సృజనాత్మకమైన ప్రయోజనాలకు వినియోగించవలసిన జాతీయఆదాయం మానవజాతి నిర్మూలనకు దోహదం చేసే మారణఆయుధోత్పత్తికై కేటాయించబడుచున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ మహాసభలో సభ్యులు తీర్మానం చేశారు.

జూలై రెండవవారంలో మాస్కోలో జరుగనున్న ప్రపంచ నిరాయుధీకరణ శాంతి సదస్సుకు శుభాకాంక్షలు అందచేస్తూ మహాసభలో తీర్మానం చేయబడినది.

నిన్న యిక్కడ జరిగిన నిరాయుధీకరణ శాంతి సదస్సును శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రారంభించారు. శ్రీ శ్రీనివాస్ లాహోటి, రాష్ట్ర ఎగువసభ ప్రతిపక్ష కమ్యూనిస్టు నాయకులు శ్రీ మక్దుం మొహియుద్దీన్ ఎం.ఎల్.సి; శ్రీ మనోహర్ రాజ్ సర్సేనా ప్రభృతులు సభలో ప్రసంగించారు.

ఎం.ఇడి పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూలై 1

గత మార్చిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎం.ఇడి పరీక్షా ఫలితాలు దిగువనీయబడినవి.

ద్వితీయశ్రేణి: 1 2 మరియు 8.

తృతీయశ్రేణి: 3 4 9 13 15 16 21 మరియు 28.

డిస్టింక్షన్‌లోమాత్రం ఉత్తీర్ణత పొందిన వారు: 6 మరియు 7.

పిహెచ్.డి. డిగ్రీలు

"రామరాజ భూషణుడు అతని కృతులు" అను నంశంపై థీసిస్ సమర్పించిన శ్రీ కె సుబ్రహ్మణ్యశాస్త్రి పిహెచ్.డి. డిగ్రీకి అర్హుడుగా ప్రకటింపబడ్డాడు. ప్రస్తుతం యితడు సికింద్రాబాదు అర్ట్సు, సైన్సు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేయుచున్నాడు.

ఉస్మానియా కళాశాల వృక్షశాస్త్రం లెక్చరర్ శ్రీ కె. వెంకటనరసింహారావుగూడ వృక్షశాస్త్రంలో ఒక అం

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

పూర్వం జారీచేయబడిన ప్రకటనను రద్దుచేస్తూ డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్. (1) 1-4-1962 నుండి 30-9-1963 1½ సంవత్సరము కొరకు మరియు ప్రత్యామ్నాయముగా (2) 1-4-1962 నుండి 30-9-1964 రెండున్నర సంవత్సరాల కొరకు 24-7-1962 వరకు అందునట్లు సెక్షనల్ కంట్రాక్టుల సీల్డు టెండర్లు కోరుచున్నారు.

(ఎ) పరిధి రు: 50,000/- వరకు రిపేర్లు, మెయింటనెన్స్ మరియు నూతన పనులు.

(బి) దిగువ కోనులకు ఒకేవ్యాయం ఏ అంశమునకైన రు. 5,000/-కు మించకుండా వుండే ఖరీదుకు రిపేరు పనులకు కొద్దిమొత్తములలో వస్తువుల సప్లయి.

క్రమ సంఖ్య	కోనల్ ప్రాంతం	ఒకటిన్నర సంవత్సరమునకు సరి అంచనా విలువ	రిటైనింగ్ ఫీజు	ఒకటిన్నర సంవత్సరమునకు యివ్వవలసిన సెక్యూరిటీ విలువ	రిటైనింగ్ ఫీజు
	వెస్టరన్ జోన్				
(1)	సికింద్రాబాద్ నుండి వాడి (సికింద్రాబాద్, హైదరాబాద్ మధ్య భవనములు మరియు వాడి మినహా)	రు. 1,00,000	రు. 2,500	రు. 15,000	రు. 400
(2)	సికింద్రాబాద్ నుండి డోర్నాచలం (సికింద్రాబాద్-కాచిగూడమధ్య భవనముల మినహా)	1,25,000	3,200	15,000	400

ఇతర వివరములు, టెండరు ఫారములను ప్రతిదానికి రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్, వెస్టరన్ డివిజన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి 28-7-1962 మధ్యాహ్నం 12-0 గంటలలోపున పొందవచ్చును.

కిర్లోస్కర్ డికార్టికేటర్లు

- "కాపేజ్" చేతి డికార్టికేటర్
- "కల్యాణ్" చేతి, విద్యుత్ డికార్టికేటర్
- "కల్యాణ్" విద్యుత్ డికార్టికేటర్
- ఇంటి వాడుకలకు
- పరిశ్రమలకు
- నూనె మిల్లులకు



క్రమమైన యంత్రపరికరము లుండుట దనగా పరిశ్రమలో ముందడుగు వేయుట. ఇందువేతనే వ్యవసాయదార్లు, వర్తకులు, పారిశ్రామికులు చాలా భాగం తమ పరిశ్రమలకు కిర్లోస్కర్ డికార్టికేటర్లనే యెన్నుకొందురు. వారికి త్రివిధ లాభములు గలవు-పనిచేగము, ఖర్చు తక్కువ, అధిక దిగుబడి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి, దక్షిణ సర్కారు

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
288/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం-ప్ర)

దిగుమతి లైసెన్సులు జారీ

అప్పీళ్ళ పరిశీలనకు ప్రత్యేక సెక్షన్ల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 1

లైసెన్సింగ్ అధికారుల నిర్ణయాలపై వర్తకుల వద్దనుండి వచ్చే మొదటిఅప్పీళ్ళు పరిశీలించడానికి ఈ క్రింది కార్యాలయాలలో ప్రత్యేక సెక్షన్లు ఏర్పాటు చేయబడినాయి. ఎగుమతులు దిగుమతుల చీఫ్ కంట్రోలరు కార్యాలయం, న్యూఢిల్లీ, బొంబాయి, మద్రాసు, ఎర్నాకులములలోని ప్రాంతీయ దిగుమతి వాణిజ్య కంట్రోలు కార్యాలయాలు, కేంద్ర లైసెన్సింగ్ ప్రాంతం న్యూఢిల్లీ. నిబంధనల ప్రకారం లైసెన్సింగ్ అధికారుల నిర్ణయంలో సంతృప్తిపడనటువంటి వారు తమ దరఖాస్తులపై చర్య తీసుకున్న కార్యాలయానికి ఉత్తర్వు వచ్చిన 30 రోజులలోగా మొదటి అపీలు చేసుకోవచ్చు.

శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ అధ్యక్షతక్రింద నెలకొల్పబడిన ఎగుమతులు దిగుమతుల విధానం పరిశీలన సంఘం చేసిన సిఫార్సు మేరకు పైనిర్ణయం జరిగింది.

ప్రజారోగ్యఇంజనీరింగు శిక్షణార్థులు

815 మందికి ఆర్థికసహాయం

న్యూఢిల్లీ, జులై 1

ప్రస్తుత సంవత్సరములో వివిధ ప్రజారోగ్య ఇంజనీరింగు తరగతుల్లో శిక్షణ నిమిత్తం పంపబడగల ఈ 815 మంది ప్రజారోగ్య ఇంజనీర్లు ప్రజారోగ్యశాఖకు చెందిన సహాయక ఇంజనీరింగు సిబ్బందికి స్టయిపెండులు, రుసుములు మొదలయిన వాటి రూపేణా ఆర్థికసహాయం చేయాలని కేంద్రప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపికి గాను పురపాలక సంస్థలు అభివృద్ధి ట్రస్టులు స్థానికసంస్థలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారాను పంపే శిక్షణార్థులు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆమోదం లభించిన పిమ్మట ఈ ఆర్థిక సహాయానికి అర్హులవుతారు. రాష్ట్ర ప్రభుత్వాలు లేదా స్థానిక సంస్థలు యెన్నికఅయిన శిక్షణార్థులకు మామూలుగా యివ్వవలసిన జీతభత్యములు కూడా ఈస్టయిపెండ్లతోపాటు చెల్లిస్తూనే ఉంటాయి.

కేరళలో సీసం ఫ్యాక్టరీ

త్రివేండం, జూలై 1

ఒక కెనడాసంస్థ సహాయంతో కేరళ రాష్ట్రమందు ప్రయివేటు రంగములో రు. 5 కోట్లతో ఒక సీసం ఫ్యాక్టరీ ఏర్పరచబడుతుంది. ఈ ఫ్యాక్టరీలో యేటా 20 వేల టన్నుల సీసం తయారవుతుంది. సీసపుఖనిజం కెనడా నుండి దిగుమతి చేసుకోబడుతుంది. ఈ ఫ్యాక్టరీ అడయార్‌లో యేర్పరచబడుతుందట.

బిహార్‌లో వరదలు

పాట్నా, జూలై 1

బాగ్మతి వరదలకు తట్టుకోలేక ముజఫర్‌పూర్ జిల్లాలోని డాంగ్ లైరాంగ్నియాల మధ్యగల రైల్వే బ్రిడ్జి కూలిపోయింది. కోసినది నీటి మట్టంగూడా క్రమంగా పెరుగుతున్నది.

మొదటిచిత్రం:-పట్టుపురుగులు మల్బరీఆకుపై, రెండవచిత్రం:-పట్టు గూళ్ళనుండి దారంతీయబడుతున్నది. మూడవచిత్రం:-పట్టుగూళ్ళు ఆరబెట్టబడుతున్నాయి.

కొన్నిరకాల మిల్లువస్త్రం

అమెరికాకు ఎగుమతి చేయగూడదని 4 దేశాలకు విజ్ఞప్తి

వాషింగ్‌టన్, జూలై 1

కొమింటాంగ్ చైనా, ఇజ్రాయిల్, అరబ్‌రిపబ్లిక్, కొలంబియా దేశాలు కొన్నిరకాలయిన వస్త్రాలను అమెరికాకు ఎగుమతిచేయగూడదని కోరబడినవని వాణిజ్యశాఖ నిన్న ప్రకటించింది. ప్రభుత్వంఏర్పాటుచేసిన టెక్సుటైల్ అడ్వయిజరీ కమిటీ సిఫార్సుపై ఈచర్య తీసుకోబడిందట.

అక్టోబర్ 9న ఉగాండాకు స్వతంత్రప్రాప్తి

లండన్, జూలై 1

వచ్చే అక్టోబర్ 9న, తూర్పుఆఫ్రికా రక్షిత ప్రాంతంగావున్న ఉగాండాకు దానికి చెందిన 7మిలియన్ల ప్రజలు స్వతంత్రహక్కు పొందే ప్రతిపాదనను బ్రిటన్ మొన్న తన ఆమోదాన్ని తెలిపింది.

కాగితం మిల్లు మార్పు జరగదు

హైదరాబాద్, జూలై 1

రాజమండ్రిలోని ఆంధ్రా పేపర్ మిల్లును కర్నూలుకుగాని, మరొక చోటుకుగాని మార్చనున్నట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తసరైనది కాదు. విస్తృతపరిచే ఈ మిల్లును రాజమండ్రి లోగాని చుట్టుప్రక్కలగాని మాత్రమే నెలకొల్పుతారు.

మేలురకం విత్తనాల సరఫరా

రూ.230 లక్షల ఖర్చుతో కేంద్రప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, జూలై 30

అధికాహారోత్పత్తి ఉద్యమములో భాగంగా వ్యవసాయదారులకు దాదాపు నన్ని మేలిరకంవిత్తనాలు సరాసరిగా అయ్యేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. మూడవ ప్రణాళికా కాలములో ఈ పథకంక్రింద రు. 230 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ కార్యక్రమము క్రింద మేలురకం విత్తనాల ఉత్పత్తి పంపిణీ, మార్కెటింగ్ బాధ్యతఅంతా నిర్వహించడానికి విత్తనాల జాతీయ కార్పొరేషన్‌ను యేర్పాటు చేస్తారు. ఈసంస్థ త్వరలోనే కంపెనీగా రిజిస్టరు కాబోతున్నది. వివిధ రాష్ట్రాలలో ఈ కార్పొరేషనుకు శాఖలు ఏర్పాటు అవుతాయి. ఇది మొదటిలో మిశ్రమ జాతి మొక్క జొన్నవిత్తులు, జొన్న విత్తులకు సంబంధించిన పని నిర్వహిస్తుంది. అటు తర్వాత ఈ సంస్థ కార్యకలాపాలుఇతరఆహారధాన్యాలు, ఆహారంగా ఉపయోగించేనూనెవిత్తనాలకు కూడా విస్తరింపచేయడం జరుగుతుంది.

ఈసంస్థను నెలకొల్పడంలో భారత ప్రభుత్వానికి అమెరికా సహాయసంస్థ రాక్‌ఫెల్లర్, ఫోర్డుఫౌండేషన్ సంస్థల సహకారం లభించగలదని తెలుస్తున్నది. ఈసంస్థలు ఈ విషయంలో సాంకేతిక సలహాలు ఇవ్వడమే కాక విదేశాల నుంచి ప్రత్యేక పరికరాలు తెప్పించుకొనేందుకు, వ్యవసాయ క్షేత్రాలలో ప్రయోగాల ఏర్పాటులకు కూడా తోడ్పడతాయి. విత్తనాల ఉత్పత్తి కార్యక్రమంలో ఉపయోగించే నిమిత్తము 24 లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు అమెరికానుండి లభించగలవని ఈ విషయమై వారు మాట ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ విషయంలో అమెరికన్లను మెప్పించ భారతదేశానికి మరోచిక్కు

న్యూయార్క్, జూలై 1

గోవా, కాశ్మీరు విషయంలో భారత విధానాన్ని అమెరికన్‌లకు నచ్చజెప్పలేని భారతదేశానికి మరో సమస్యగూడ ఎదురైంది.

సెక్యులర్ స్టేటుఅంటే మతరహితమయినట్టిది, భగవంతునిపై నమ్మకం లేనట్టిది. దాదాపు కమ్యూనిస్టు దేశమని అమెరికనులు భావిస్తారు.

న్యూయార్కు స్టేట్ పబ్లిక్ పాఠశాలలందు అధికార ప్రార్థనలను నిషేధిస్తూ అమెరికన్ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పువల్ల భారతదేశంయిపుడు కాశ్మీర్ విషయంలో అమెరికన్‌లను మెప్పించుట కష్టమయిన పనియే.

పాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూలై 30

(క్వింటల్ ధరలు)

పాలకుర్కులు బియ్యం	55-00	58-50
గుజ్జాలు	61-00	62-00
నెం. 10 నెంబర్లు	58-00	59-00
పొడ్డు బియ్యం	49-00	52-50
గర్కాలు	51-00	54-00
జానకిరాలు	56-00	62-00
బంగారు తీగెలు	64-00	68-00
కాట్టెబియ్యం	43-00	47-00
24 నెంబర్లు	35-00	66-00
ఎస్.కె.కె. బియ్యం	64-00	66-00
కొత్తసాంబర్లు	66-00	79-50
పాతసాంబర్లు		
తుమ్మ బియ్యం	60-00	60-50
పచ్చజొన్నలు	39-00	40-00
పచ్చిజొన్నలు	39-00	41-00
తెల్లజొన్నలు	45-00	50-00
పసుపు	166-00	169-00
కందులు పెద్దవి	49-00	53-00
కందులు చిన్నవి	46-00	48-15
మినుములు	75-00	79-50
పెసలు	44-00	46-50
పెనలు	45-00	50-00
ఉలవలు	28-50	31-00
శెనగలు	49-00	57-00
మింపపళాయలు	140-00	210-00
చింతపండు	70-00	98-00
వుల్లిగడ్డ	14-00	16-50
యెల్లిగడ్డ	90-00	98-00
తెల్లమువ్వలు	108-00	155-00
జమురాలు	56-00	59-00
ధనియాలు	59-00	68-00
జీలకర్రలు	54-00	57-00
ఇలాతిపల్కు పెద్దది	102-00	104-00
ఇలాతిపల్కు నం: 18	7 -00	78-00
తిన్ని గోధుమలు	60-00	70-00
కర్‌బతి గోధుమలు	52-00	61-00
పత్తిగింజలు	65-00	89-00
కందులు పెద్దవి	69-00	71-00
కందులు చిన్నవి	46-00	49-25
కందిపప్పు పెద్దది	69-00	71-00
కందిపప్పు చిన్నది	63-00	65-00
పెసరపప్పు	51-00	56-00
మినుపపప్పు	108-00	110-0
పెసరపప్పు	69-00	71-00
పల్కునూనె 10 కిలో	17-25	17-87
కల్నీపిండి	25-00	25-25

ఉపాధ్యాయ దినంగా రాష్ట్రపతి జన్మదినం

న్యూఢిల్లీ, జూలై 1

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ జన్మదినమగు సెప్టెంబరు 5 వ తేదీన ఈ సంవత్సరం నుండి ఉపాధ్యాయ దినముగా ప్రతి ఏడు జరుపబడుతుంది. ఉపాధ్యాయ సంఘమే జాతీయఫౌండేషన్, రాష్ట్రపతిని వారి జన్మదినాన్ని ఉపాధ్యాయదినంగా జరుపుటకు అంగీకరింప జేసింది.

వెండి, బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890

హైదరాబాద్, జూలై 30

బంగారం	124-25
ఆర్నోర్ ఛిప్	124-50
నవరసు	98-00
వెండి(100)	212-00
వెండి చిల్లర	2-19

యూరోపులోని అమెరికా సైన్యం

7500 మందిని ఉపసంహరించుటకు నిర్ణయం

వాషింగ్టన్, జూలై 1

ఈ సంవత్సరం యూరోపు నుండి 7500మంది సైనికులను అమెరికా ఉపసంహరించుకుంటున్నదని నిన్న ప్రకటించబడింది.

బెర్లిన్ పరిస్థితి నిమిత్తంగా గత సంవత్సరం అమెరికా యూరోపుకు సైన్యాన్ని పంపింది. అప్పటినుండి యింతవరకు సైన్యమును ఉపసంహరించనే లేదు.

బిజెర్టానిమాన, నౌకాస్థావరాల ప్రాంతం ట్యునీషియా కప్పగింత

ట్యునిస్, జూలై 1

బిజెర్టా విమాన, నౌకాస్థావరాలున్న దక్షిణభాగాన్ని ఫ్రాన్సు ట్యునీషియాకు గత సాయంత్రం అప్పగించింది.

నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

టెండర్ నోటీస్ (ప్రింటింగ్)

1962-63 సంవత్సరమునకు మాకు కావలసిన ముద్రణ వస్తువులు సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్ నిబంధనలు స్పెసిమన్ ప్రింటింగ్ ఫారములు యీ కార్యాలయము నుండి పని వేళలలో పొందవచ్చును. టెండరుఫారం కోరబడిన ధరావతు పైకం రు: 250/- చెక్కుద్వారా చెల్లించేయెడల షెడ్యూలు బ్యాంకుపైన "గుడ్‌ఫర్ పేమెంట్" అనియు లేక అకౌంట్స్ డిపార్టుమెంటులో నగదుచెల్లించి పొందిన రసీదును జతపరుచవలెను. ఏ కారణము చూపక ఏ టెండరయిన కొంతభాగముగా కాని లేక పూర్తిగా కాని అంగీకరించుటకు, నిరాకరించుటకు హక్కుగలిగి యున్నాము.

టెండర్లు మాకు 10-7-1962 గురువారం సా: 3-0 గంటకు అందవలెను.

జయప్రదమైన 8 వ సంయుక్త వారం!
కావ్యమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ జైకిషన్.
ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి-ఔర్-రాస్తా

కా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

ఖుసంత్ — హైదరాబాద్ ఫోన్: 24472 — ఆటలు: 3-15, 6-15, 9-30.
ప్యారడైజ్ — సికింద్రాబాద్ ఫోన్: 72964 — ఆటలు: 3-15, 9-30.
ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

5 వ సంయుక్త వారం!
దేవి ఫిల్మ్స్ వారి:

మురిపించే ముప్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

దీపక్ మహల్- హైదరాబాద్
ఆటలు: 6-00, 9-30 గం:
—నవయుగ విడుదల.

2 వ వారం!
వినోద్ ఫిలిమ్స్ పౌరాణిక చిత్రం:

నాగ్ దేవత

తారాగణం: అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్. వ్యాస్, నిరంజనశర్మ, లీలాచిట్నీస్.

నౌరంగ్- (పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
—ఉషా ఫిలిమ్స్ రిలీజ్.

20 వ సంయుక్త వారం
కాబా మూవీస్ వారి:

మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.

నిర్మాత:- సి. సుందరం.
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు,

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ — సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
శ్రీ ఫిల్మ్స్ విడుదల.

8 వ మహత్తర వారం
కుటుంబములకు వినోద చిత్రం.
విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

ప్రభాత్- హైదరాబాద్
అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-15, 9-30.

పరిశ్రమ్ టాకీస్ లో
పెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

4 వ వారం:
రామా — మోహన్
వరంగల్ — నిజామాబాద్
—విజయ విడుదల.

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకువారి

కొత్త బ్రాంచి

హైదరాబాదు అబిడ్ రోడ్డులో
(పి. ఓ. బాక్సు నం. 117) (టెలిఫోను నం. 33745)

ఈ గ్రామ్ తో ఉన్న బోటు ఇది

అబిడ్ రోడ్ — గన్ ఫౌండ్రీకి →

బస్సు స్టాపు

పైంట్ అవుట్ గ్రామర్ స్కూలు	పైంట్ అవుట్ చర్చి

కింగ్‌కోఠీ రోడ్డు

సమస్తమైన
- బ్యాంకింగు సదుపాయాలను సమకూర్చగలము
- సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద ఇచ్చే వడ్డీ 3%
- ఆయా గడువులనుబట్టి డిపాజిట్టులమీద ఇచ్చే వడ్డీ 3¾ నుంచి 5%

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకు లిమిటెడ్,

యునైటెడ్ కింగ్డమ్‌లో ఇన్‌కార్పొరేటెడ్ అయినది
మెంబర్ల బాధ్యత పరిమితం



హైదరాబాదు-ఎ

జులై 8 మంగళవారం

405.4 మీ (740 కి.లోసై)

ఉ: 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా. 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 విజయవాడవలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 గంగూబాయ్ హంగల్: ఖయాల్, 8-45 వర్షిసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము కార్మిక సంక్షేమ కేంద్రాలు ప్రసంగం వింతలు-విశేషాలు సినిగీతి, 1-00 సుగం సంగీత్. 1-15 అబ్దుల్ కరీంఖాన్: ఖయాల్, తుమ్రీ. 1-30 వాద్యగోష్ఠి. 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వివలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు వివలె. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వర్తికటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 6-30 నగరవాణి, లలిత్ సంగీత్, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 సుగం సంగీత్, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 ప్రో: ఎస్. జి. డామ్‌లే "కైగిసిస్ ఇన్ ఫెయిత్" అను ఆంగ్ల ప్రసంగమునకు ఉర్దూ, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం, 8-30 వి. చెల్లప్ప, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హిందూస్థానీ సంగీత కచేరి (బొంబాయినుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కి.లోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కి.లోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి.లోసై)

మ: 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 ఎస్. రామకృష్ణ అయ్యర్. 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వి. చెల్లప్ప. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కి.లోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎవలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-45 హైద్రాబాద్ ఎ వలె, 8-00 లయచిత్రం: బాపుశాస్త్రి, 8-15 హైదరాబాద్ ఎవలె, 9-15 శాస్త్రీయ సంగీతము. 9-30 హరికథ (విజయవాడనుండి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కి.లోసై)

ఉ: 6-30 శుభోదయం. 6-35 భక్తి రంజని: 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వి. అనంతలక్ష్మి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12-10 వయోజన విద్యాంనుడు, 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమము, 1-30 వి. అనంతలక్ష్మి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, వర్షిసార సమాప్తి.

సా: 6-00 స్థానికవర్తికటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 8-00 ఇంద్ర ధనుస్సు-మహేశ్వేత నాటిక 8-30 ఉభయ కుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-45 ఫిల్ము సంగీతము, 9-00 అం-వా, 9-15 మన్నార్‌గుడి పావిత్రి అమ్మాళ్: గోటువాద్యము, 9-30 రుక్మిణీ కల్యాణం హరికథ కాలక్షేపం 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

...—

హైదరాబాదు ఎగ్జిబిషన్‌లో జపాన్ మెషినరీ సెంటర్ స్టాల్

హైద్రాబాదు, జులై 1

వచ్చే జనవరిలో యిక్కడ నిర్వహించబడే ఎగ్జిబిషన్‌లో బొంబాయిలోని జపాన్ మెషినరీ సెంటర్ ఒక స్టాలును యేర్పాటు చేస్తుందని యీ సందర్భంలో ఎగ్జిబిషన్ కమిటీ, రాష్ట్ర పరిశ్రమలశాఖ డైరెక్టర్ మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయని తెలుస్తున్నది.

కొత్తగూడెం స్కీం సకాలంలోనే అమలు

కేంద్ర ఉపమంత్రి శ్రీ అలగేశన్ వాగ్దానం

హైద్రాబాదు, జులై 1

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యతరపున ఒక రాయబార వర్గం గతనెల 29న కేంద్ర నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖల ఉపమంత్రి శ్రీ వి. అలగేశన్ మకలుసుకొని రాష్ట్రములో విద్యుచ్ఛక్తికి యేర్పడ్డ కొరతను దానివల్ల తలెత్తిన సమస్యలను వివరించి, తగినంత విద్యుత్ సరఫరా సౌకర్యం లభించేటట్లు చూడవలసిందని అభ్యర్థించింది.

ఈ రాయబార వర్గానికి సమాఖ్య అధ్యక్షులు శ్రీ జయచంద్ డి.లా హౌడే నాయకత్వం వహించారు- శ్రీ లాహౌడే రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు యేర్పడ్డ కొరత ఇక్కడి పారిశ్రామికులకు చాలఆందోళన కలిగిస్తుందని కేంద్రఉపమంత్రి శ్రీ అలగేశన్‌కు వివరించారు. విద్యుత్ సరఫరాకు కొరత యేర్పడిన కారణాన రాష్ట్రములో పారిశ్రామిక ప్రగతిని సాధించుటకయి జరిగే కృషికి అవరోధము యేర్పడే అవకాశమున్నదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోనున్న పరిశ్రమలు మళ్ళింపు ప్రతిపాదనకు ఇది అంతరాయం కలిగించకగల ఖీకలదన్నారాయన.

కేంద్ర ఉపమంత్రి శ్రీ అలగేశన్ తనను కలవిన రాయబారవర్గము తెలిపిన అంశాలనువిని వాటిని పరిశీలించగలమని చెప్పినట్లు తెలుస్తున్నది.

కొత్తగూడెం స్కీం సకాలంలోనే ప్రారంభించబడుతుందని ఆయన హామీ ఇచ్చినట్లుభావించబడుచున్నది.

శాసన మండలికి పోటీ చేయు అభ్యర్థుల పేర్లు

పట్టభద్రులు, టీచర్ల నియోజక వర్గాల నుంచి

హైద్రాబాద్, జులై 1

రాష్ట్ర శాసన మండలికి 8 మంది సభ్యులను యెన్నుకొనుటకై వివిధ పట్టభద్రులు. ఉపాధ్యాయులకు చెందిన నియోజక వర్గాలలో యీనెల 8 న పోలింగు జరుగుతుంది. ఈ క్రింది వారు రాష్ట్రంలోని ఆయా నియోజక వర్గాలలో అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

ఉత్తర సర్కార్లు పట్టభద్రులనియోజకవర్గం నుంచి యీ యెన్నికలో పోటీచేస్తున్న అభ్యర్థులు శ్రీయుతులు కె. సత్యేశ్వర శాస్త్రి, జి. అచ్యుతరామరావు, టి. దేవికానందరావు, ఎన్. సోమయాజులు, వి. సూర్యనారాయణమూర్తి, ఎస్. సూర్యప్రకాశం, మధ్యసర్కార్ల గ్రాడ్యుయేట్సు నియోజకవర్గ అభ్యర్థులు- శ్రీయుతులు కె. సుబ్బారావు, కె. సత్యనారాయణ మూర్తి, టి. కనకరాజు, వి. సత్యనారాయణ, యం. వి.ఎస్. పాపాజీరావు, వై. వెంకట కృష్ణారావు, ఆర్. వి. రామారావు, ఎస్. శ్రీ రామారావు దక్షిణ సర్కార్ల పట్టభద్రుల నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు: శ్రీయుతులు కొడాలి జామోదరయ్య, టి ఎస్. రామారావు, నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు, యం.పి నర్సిరెడ్డి, వి గోపాలకృష్ణమూర్తి, వి మీనయ్య, శ్రీమతి పి. లీలావతి.

ఉత్తర సర్కార్ల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు శ్రీయుతులు టి.పి.వి. కూర్మాచార్యులు, తెన్నేటి వెంకటరామమూర్తి. డి. రామమూర్తి, ఆర్. సుబ్బయ్య.

మధ్య సర్కార్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేయు అభ్యర్థులు: శ్రీయుతులు ఎ. లక్ష్మీనృసింహమూర్తి, జటావల్లభుల పురుషోత్తం, డి ఎస్. సుబ్రహ్మణ్యం, వి. యజ్ఞేశ్వర సోమయాజులు, యం. అన్నప్ప, సోమయాజులు, ఎస్. వి. ఎస్. రామశర్మ, కృష్ణాటీచర్ల నియోజకవర్గపు అభ్యర్థులు: శ్రీయుతులు వి రాజారావు, వెంపటి పురుషోత్తం, ఎస్. కృష్ణ మూర్తి, వి. శ్రీరామమూర్తి.

గుంటూరు టీచర్ల నియోజకవర్గపు అభ్యర్థులు: శ్రీ ఎ. రామకృష్ణారావు, కె. నర్సింగరావు. జి. రాజరత్నం, జి. లక్ష్మయ్య. వి. సత్యనారాయణ. వి. వేమారెడ్డి, యం. భగవంతరావు, తూర్పు తెలంగాణా టీచర్ల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు శ్రీయుతులు పొలసాని నర్సింగరావు, కె. సుందరరామారావు.

(ఎ. ఎన్. ఎస్.)

....—

మహబూబునగరం జిల్లాలో కొత్త రైల్వే మార్గాలు

మహబూబ్‌నగర్, జులై 1

అధికార వికేంద్రీకరణకుపూర్వము అభివృద్ధి ప్రణాళికలను నిర్వహించుచుండిన మహబూబునగరం జిల్లా ప్లానింగు కమిటీవారు రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి దశలో ఈ జిల్లాలో కొత్త రైల్వేమార్గాల అవసరాలను గుర్తించి ఒక ప్రణాళికను సిద్ధపరచి ప్రభుత్వానికి రైల్వేశాఖవారికి అందజేసినట్లు తెలిసినది. ఈ ప్రణాళిక స్వరూపములో ప్రస్తుతము ఉన్న రైల్వేమార్గముకాక అయా ప్రాంతాలనుకలుపుతూమూడు కొత్త రైల్వేమార్గాల నిర్ణయించి పై అధికారులకు సిఫారసు చేయబడినది. ఈ నూతనమార్గాల స్వరూపము ఈ విధంగా నున్నది: గద్వాల నుండి కొత్తగూడెము వరకు ఒకరైల్వేలైను రెండవది కాండూరు నుండి మహబూబునగరం జంక్షన్‌గా నిర్ణయించబడి కల్వకుర్తి దేవరకొండ మీదుగా నాగార్జునసాగరం వరకు, మూడవది మహబూబునగరం నుండి నారాయణపేట ద్వారా లోంబాయి లైను కలవడము ఈమూడు నూతన మార్గాలవల్ల జిల్లాలోని అన్ని తాలూకాల ప్రయాణీకులకు వ్యాపారస్తులకు అనుకూలత ఏర్పడి అన్ని రంగాలలో అభివృద్ధి పొందుటకు వీలున్నది. ప్రజాహిత దృక్పథముతో ప్లానింగు కమిటీవారు నిర్ణయించిన రైల్వే మార్గాల సమస్య అధికారవికేంద్రీకరణతర్వాత ఏర్పడిన జిల్లాపరిషత్తుతో రాకపోవటం చాలా శోచనీయము. జిల్లా పరిషత్తువారు తృతీయ ప్రణాళికలోనైనా ఈ నూతన రైల్వే మార్గాలనుగూర్చి ఆలోచించి తగినకృషి సలిపి జిల్లా ప్లానింగు కమిటీవారి నిర్ణయాలను పూర్తిచేసి వారిసిఫారసును ఫలవంతమొనర్చి జిల్లాప్రజలకు హితమొనర్చుట కర్తవ్యమని ఇచ్చట భావించబడుచున్నది.

అడ్డిక్ మెట్‌లో శ్రీ టి. అంజయ్య యం.ఎల్.ఏ పాదయాత్ర

ముషీరాబాదు నియోజక వర్గపు శాసన సభ్యులు శ్రీ టి. అంజయ్య ఐస్తి కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వి. శంకరయ్య దళిత జాతి సంఘ అధ్యక్షులు, శ్రీ జి. చెన్నయ్య, శ్రీ పి. గండయ్య, డి. అశోక్‌కుమార్, శ్రీ పి. లక్ష్మీ నారాయణ అడ్డిక్ మెట్‌లోని మహాత్మా గాంధీ గ్రంథాలయం కార్యదర్శి, శ్రీ జి జ్ఞానేశ్వర్ తదితర కాంగ్రెసు కార్యకర్తలతో కలసి అడ్డిక్ మెట్ ప్రాంతపు ఐస్తిలో నేడు ఉదయం పాదయాత్ర జరిపారు. ఈ పర్యటనలో ఆయన యిక్కడ నల్లాల కొరతవల్ల యేర్పడ్డ పరిస్థితులను గమనించి వాటిని సర్దుబాటు చేయుటకై కృషి చేయగలమని హామీ యిచ్చారు.

—...

విద్యుదుత్పత్తి పెరుగుదల

1962 ఫిబ్రవరి నెల వివరాలు

న్యూఢిల్లీ, జులై 1

భారతదేశంలో 1962 ఫిబ్రవరిలో పబ్లిక్ విద్యుత్ కేంద్రాలు 16101 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశాయి. అందులో 15781 లక్షల కిలోవాట్ల విద్యుత్తును వాడకందార్లకు విక్రయించారు.

1961 ఫిబ్రవరిలో దేశంలో యీ విద్యుత్ కేంద్రాలు 13775 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగా అందులో 11:16 కిలోవాట్ల విద్యుత్తు వాడకం దార్లకు విక్రయించారు.

అంటే 1961 ఫిబ్రవరిలో కన్న 1962 ఫిబ్రవరిలో విద్యుదుత్పత్తి దాదాపు 17 5 శాతం హెచ్చు అన్న మాట.

హృషికేష్‌లో భారతీయ సాధు విద్యాపీఠం

కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చే ప్రారంభోత్సవం

హృషికేశ్, జులై 1

అఖిలభారత సాధు సమాజ్ అధ్యక్షుడు యిక్కడ నెలకొల్పబడ్డ భారతీయ సాధు విద్యాపీఠానికి కేంద్ర ప్రణాళికలు, కార్మిక శాఖల మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా గతనెల 29 న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి సమాజ్ పర్యింగ్ ప్రెసిడెంట్ మహా మండలేశ్వరస్వామి సుఖదేవానంద్ అధ్యక్షత వహించారు పీఠం ప్రారంభోత్సవానికి ముందు కేంద్రమంత్రి శ్రీగుల్జారీలాల్ నందా యిక్కడ నిర్మించ సంకల్పించిన ఆధ్యాత్మిక యోగాశ్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సాధు విద్యాపీఠమునకు స్థానిక పరమార్థ నికేతనం భూరి విరాళ మిచ్చింది

భారతీయ సాధు విద్యాపీఠమునకు ప్రధాని శ్రీ నెహ్రూ శుభాశంసలు పంపారు.

—...

నాంపల్లి స్టేషన్‌లో జనసంఘ వాలంటీర్ల ప్రదర్శనలు

రైల్వేరేట్లు హెచ్చింపునకు నిరసనగా

హైద్రాబాదు, జులై 1

రైల్వేఛార్జీలు హెచ్చింపుకు అసంతృప్తిని తెలుపుటకై హైద్రాబాదులోని జనసంఘ వాలంటీర్లు 20 మంది నేడుఉదయం నాంపల్లిరైల్వేస్టేషన్‌లో నన ప్రదర్శనాన్ని ప్రారంభించారు. వీరు నేడుఉదయం రైల్వేస్టేషన్‌కు వెళ్ళి ప్లాట్ ఫారంటికెట్లు కొనుక్కొని రైల్వే ప్లాట్ ఫారంమీదికి ప్రవేశించి అక్కడ జనసంఘం డిమాండ్లుగల కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమము శాంతియుతంగా నిర్వహించబడినదని జనసంఘం అభిజ్ఞవర్గాల వల్ల తెలుస్తున్నది.

పంచాయతీరాజ్ శిక్షణ కేంద్రాలకు అజమాయిషీ సంఘం

ఏర్పాటు విషయమై జాతీయ సంఘం సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, జులై 1

న్యూఢిల్లీలో జులై 2 వ తేదిన జరిగే సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవహారాల జాతీయ పరిశీలన, పరిశోధన సంఘం ప్రథమ సమావేశములో, పంచాయతీరాజ్ శిక్షణ కేంద్రాలను పర్యవేక్షిస్తూ వాటికి సలహాలు ఇవ్వడానికై ఒక సంఘం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన పరిశీలనకు వస్తుంది.

పంచాయతీరాజ్ పరిపాలనలో సమాజాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు పరచవలసిన బాధ్యత అంతా ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులపైనే ఉంటుంది. అందువల్ల అనేక మంది అనధికార సభ్యులకు శిక్షణఇవ్వవలసిన అవసరం ఏర్పడింది. ఈ అవసరం తీర్చడానికి వివిధరాష్ట్రాలకు నూరు పంచాయతీరాజ్ శిక్షణ కేంద్రాలు కేటాయించారు. ఈనూరు కేంద్రాలు కూడా ఈ సంవత్సరాంతానికి పని ప్రారంభిస్తాయని ఆశించబడుతోంది. ఈ కేంద్రాలను ఎంచుకొన్న కొన్ని అనధికార సంస్థలు నిర్వహిస్తాయి. తగిన అనధికార సంస్థలులేని చోట్ల వీటిని జిల్లా పరిషత్తులు నిర్వహిస్తాయి. ఈ కేంద్రాలకు కావలసిన అధ్యాపకులకు తర్ఫీదు ఇవ్వడానికై, పంచాయతీరాజ్ కేంద్ర శిక్షణ పరిశోధనా సంస్థలు ఏర్పాట్లు జరిగాయి.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలంటే ఈ కేంద్రాలకు ముఖ్యంగా ప్రారంభదశలో మార్గదర్శకత్వం అవసరం.

—...

ఎమ్. ఆర్. కృష్ణ ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ సెక్రెటరీ నిన్న బొంబాయి నుండి హైద్రాబాదుకు తిరిగివచ్చారు.

ఎడతెగని పరిశోధనా ఫలితం—
హామ్‌దర్ద్ ఉత్తత్తుల సామర్థ్యం

హమ్‌దర్ద్ లేబొరేటరీస్ యందలి ఎడతెగని పరిశోధన, అంతకంతకూ శోధిత యునాని ఉత్పత్తుల గుణమును పృద్ధిపరచినది. రసాయనిక వివరణా నమూనాల మూలకంగా జరుపబడిన విపులమగు వైద్య పరిశీలనలు మరియు విడువని శోధనలు- హమ్‌దర్ద్ ఉత్పత్తులన్నిటికి అశిత శుద్ధతా శక్తులను గలిగించినవి.
కూరగాయలు మరియు జంతువుల యందలి సృష్టియొక్క మూలాధారముల చర్యను అర్థం చేసుకొనుటకున్ను మానవులకు అత్యంత ప్రయోజనమున్ను మేలును సమకూర్చే నిమిత్తం వాటిని సరియైన పరిధిలో పక్వపరచబడిన కొత్త కూడికలుగా రూపొందించుటకు సంమిశ్రమపరచే నిమిత్తం, హమ్‌దర్ద్ లేబొరేటరీలు తమ పరిశోధనలను కొనసాగించుచూనే యున్నవి.

మౌల్లహమ్
సులభంగా లీనమైపోయే రూపంలోనున్న అత్యధిక దుంపనత్తువ పదార్థముగల ఔషధం. ఆకలిని, రక్తకూడికను వృద్ధివరచి, కొత్త శక్తిని ఉత్సాహమును గలిగించుటవల్ల మానవ శరీర ప్రకృతి కంతయు చురుకుదనమును సమకూర్చును.

సాఫి
రక్తమును శుద్ధపరచి, ప్రేగులు, మూత్రపిండము, శరీరముపై చర్మములద్వారా వ్యర్థ పదార్థమును తొలగించే పద్ధతిని ప్రారంభించే విధానమును పురికొల్పును.

నౌ విహాల్
గ్రైప్ సిరప్ అండ్ బేబీ టానిక్, పిల్లలకు, మలబద్ధం, అజీర్ణం, అధికవాయువు, వాంతులు, నీళ్ళ విరేచనములు, పిత్తాశయ వ్యాధులు, నిద్రరేమి, అధిక ఉమ్మిడీరుట మరియు దప్పిక. ఈ వ్యాధులను నివారించే శక్తివంత ఔషధములు.

జోషినా
పడిశెము, ముక్కుస్రావమైన జలుబు చికిత్సలకు ఉపయుక్తమైనది. జలుబుగాని రంగు భారముగాని స్వల్పచిహ్నము కనిపించగానే కొంచెం వేడినీళ్ళలో జోషినాపేసి సేవించండి.

సింకారా
పుష్టికరమైన, విటమినులు చేర్చబడిన టానిక్ (బలవర్ధక ఔషధము) వైద్యులను వాటి ఓషధి విలువ తెలిసినటువంటి వివిధ మూలికలు దీనిలో చేర్చబడియున్నవి.

రూహ్‌అఫ్‌జా
హాయిగొలిపే పానీయము, ప్రత్యేకంగా వేసవిదండు, మండుటెండ వేడి సమయమున శక్తిని నిలిపియుంచి దప్పికను పోగొట్టును ఎండదెబ్బ శ్రమను శమన పరచును. అందరి వంటొమ్మిది సహజ ఓషధి పదార్థములు సామాన్య ఆరోగ్యమును బాగుగా వుంచుటకు సహకరించును.

హామ్‌దర్ద్ ఢిల్లీ • కాన్పూర్ • పాట్నా

నిజంగా అన్ని విధాలా ఉపయోగకరమైన పంకా



కరెంటు ఖర్చు తక్కువ
గోడకు తగిలించవచ్చు,
పైకప్పుకు అమర్చవచ్చు,
మేజామీద పెట్టుకోవచ్చు—
మీ ఇష్టం వచ్చినట్టు వాడండి. కన్‌డెన్సర్, రెగ్యులేటరు, మరియు క్లోజు మెష్ గార్డుతో అమర్చబడినది.
16" స్వీప్ A.C. లో దొరకును.



ఉషా
ఈ నాడు అమ్మబడు పంకాలలో మిక్కిలి ప్రసిద్ధి పొందినది.

వాయిదాల పద్ధతి పైన కూడ దొరకును | జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ కలకత్తా-31.

ఏజంట్లు:
(1) మెసర్స్: ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్., 67-8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
(2) మెసర్స్: నథూలాల్ జి, 67/ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

టోకుధరల సూచి

జూన్ 9తో అంతమైన వారంలో

న్యూఢిల్లీ, జులై 1

జూన్ 9 వతేదీతో అంతమైన వారములో టోకుధరల సూచి 0.2 శాతం పెరిగి 126.8 అయింది. అంతకు క్రితం వారంతో సవరించిన లెక్కల ప్రకారము టోకుధరల సూచి 126.5 జూన్ 9వ తేదీతో అంతమైన వారముతో టోకుధరల సూచిక మేరో అదే వారముతో ఉన్న సూచికకంటే 0.8శాతం అధికం: నిరుడు అదేవారంతో ఉన్న సూచికకంటే ఈసూచిక 1.1 శాతం ఎక్కువ. భారతప్రభుత్వ ఆర్థిక సలహాదారు కార్యాలయాలు చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయం వెల్లడించబడింది.

జులై 2, 3, 4, 5 తేదీలు
సా॥ 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీలు.
రాజపుత్రి రహస్యం
(తెలుగు)
తా: అంజలీదేవి, రామచంద్రన్.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్ ఫోన్ నెం: 5886.

ప్యాలెస్‌లో 6-7-62 మ॥ 12-00 గం. కు
గొప్ప విడుదల
మరువరాని మహత్తర కథా వస్తువు. ఇంపైన సంగీతము, రసవత్తర కథావస్తువు మిమ్ముల ఆనందపరచును.
ఎమ్. ఎమ్. పిక్చర్స్
అప్పగింతలు
(తెలుగు)

తా: జమున, జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, రాజసులోచన.
దర్శకత్వం: మధుసూదన్ రావు.
ప్యాలెస్- హైద్రాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్
—ఈ స్టుడియా విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy
M.A. for the Golkonda Publaction LtdGolkonda
Printing Press Hyderabad (A.P)